
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 29.0
కనిష్ఠం 18.0
****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
మంగళవారం 25 నవంబరు 2025



చెక్కు చెదరని కట్టడాలు

- సజీవంగా నిజాం నాటి ఆనవాళ్లు
- చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన 'డిండి' 7



చికెన్ ధరలు | లైవ్: రూ.140 | డ్రెస్: రూ.220 | స్కిన్‌లెస్: రూ.240

రిజర్వేషన్లలో.. చిత్ర విచిత్రాలు



- 2019తో పోల్చితే బీసీలకు 4శాతం తగ్గుదల
- పెరిగిన ఓపెన్ కేటగిరీ, ఎస్సీ, ఎస్టీల సీట్లు
- అత్యధిక జనాభా ఉన్న వర్గాలకు అధిక కేటాయింపుతో కొన్ని వర్గాలకు సీట్ల గల్లంతు

గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల ఖరారు ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తిని మిగిల్చింది. మండలం యూనిట్‌గా సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించామని అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో రిజర్వేషన్ల కేటాయింపులో పారదర్శకత కొరవడినట్టు కన్పిస్తోంది. జిల్లా లో 2019తో పోల్చితే బీసీలకు సుమారు 4శాతం రిజర్వేషన్లు తగ్గగా, ఎస్సీలకు సుమారు 2శాతం పెరిగింది. ఎస్టీ రిజర్వేషన్లలో కుడి ఎడమగా అదే శాతం వర్తించింది. సీట్లపరంగా పరిశీలిస్తే ఓపెన్ కేటగిరీ, ఎస్సీ కేటగిరీలో సర్పంచ్ స్థానాలు పెరిగితే, బీసీలకు తగ్గాయి.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

జిల్లాలో 2019 రిజర్వేషన్ల కేటాయింపు విధానాన్నే రొటేషన్ పద్ధతిలో ఇప్పుడూ అమలు చేశారు. బీసీ డెడికేషన్ కమిషన్ సిఫార్సుల మేరకు బీసీల కోటాకు 2024 సామాజిక, ఆర్థిక సర్వేను, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జారీచేసిన జీవోనెం.46లో పేర్కొన్న ప్రకారం కేటాయింపులు చేసినా, క్షేత్రస్థాయిలో సమతుల్యత పాటించడంలో అధికారులు పట్టింపులేకుండా వ్యవహరించినట్లు తెలుస్తోంది. దీంతో కొందరికి అవకాశాలు లేకుండా పోయిన పరిస్థితి నెలకొందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. సాంకేతికంగా, రాష్ట్రస్థాయికి వెళ్లేటప్పటికి రిజర్వేషన్ల శాతాలు 2019 ప్రకారం సరిపోలినా, జిల్లా స్థాయిలో, అదేవిధంగా మండల స్థాయిల్లో 10శాతానికి మించి జనాభా ఉన్న ఎస్సీలకు, బీసీలకు ఆయా మండలాల్లో ఒక్క సర్పంచ్ స్థానం రిజర్వ్‌కాకపోవడంపై ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

2019కంటే 4శాతం తగ్గిన బీసీ రిజర్వేషన్లు

జిల్లాలో 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాన్ షెడ్యూల్డ్ గ్రామపంచాయతీలు 740 ఉండగా, అందులో బీసీలకు 165 సర్పంచ్ పదవులు (22.29శాతం) కేటాయించారు. ప్రస్తుతం విడుదల చేసిన గెజిట్ ప్రకారం జిల్లాలో 755 నాన్‌షెడ్యూల్డ్ గ్రామపంచాయతీల్లో బీసీలకు 139 సర్పంచ్ స్థానాలు (18.41శాతం) కేటాయించారు. 2019తో పోల్చితే ప్రస్తుతం 4శాతం సీట్లలో బీసీలకు కోతపడింది. సంఖ్యాపరంగా పరిశీలిస్తే 26 సర్పంచ్ స్థానాలు తగ్గాయి. ఓపెన్ కేటగిరీ సర్పంచ్ స్థానాలు 2019లో 370 (50శాతం) ఉంటే, ఈ దఫా ఒక శాతం పెరిగి 385 స్థానాలయ్యాయి. ఎస్సీల రిజర్వేషన్లలో 2019లో 18.37శాతంతో 136 స్థానాలుంటే, ఈ దఫా 2శాతం పెరిగింది. ప్రస్తుతం 20.26శాతంతో 153 స్థానాలు దక్కాయి. గతం కంటే 17 స్థానాలు ఎస్సీలకు పెరిగాయి. ఎస్టీల సర్పంచ్ స్థానాలు 2019లో 9.32శాతంతో 69 కేటాయించగా, ప్రస్తుతం 1శాతం పెరిగింది. ప్రస్తుతం 10.33 శాతంతో 78 సర్పంచ్ స్థానాలు దక్కాయి.

మండలం యూనిట్ అయినా

నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీలకు మండలం యూనిట్‌గా, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లను కేటాయించారు. 2019లో ఇచ్చిన విధానంలోనే 50శాతానికి లోబడి రిజర్వ్ సీట్లుండేలా కేటాయింపులు చేశారు. 2019 రిజర్వేషన్లకు రొటేషన్ అమలు చేశారు. 2019లో రిజర్వ్ అయిన సీట్లను తొలుత ఓపెన్ కేటగిరీకి మార్చి, మిగిలిన 50శాతం సీట్లలో తొలుత ఎస్సీ, ఆ తర్వాత ఎస్టీ రిజర్వేషన్ల సీట్లను కేటాయించారు. మిగిలిన చోట్ల సీట్లుంటే బీసీలకు ఇస్తూ వచ్చారు. మండలం యూనిట్‌గా రిజర్వేషన్లు అయినప్పటికీ, జిల్లా స్థాయిలో శాతం దాదాపు సరిపోయేలా ఆయా మండలాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్యను జిల్లా స్థాయిలో ఖరారు చేశారు...

- మిగతా 8వ పేజీలో...

వడ్డీలేని రుణాల పంపిణీలో జిల్లా ఫస్ట్

నేడు అన్ని నియోజకవర్గాల్లో రూ.66.78కోట్ల రుణాలు పంపిణీ

జిల్లాలో మహిళల స్వయం ఉపాధికి ఊతమిస్తున్న ప్రభుత్వం



నల్లగొండలో మహిళా సంఘాలకు రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి (ఫైల్)

మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీలో జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.304కోట్ల విలువైన వడ్డీలేని రుణాలు ఇస్తుండగా, ఒక్క నల్లగొండ జిల్లాలో రూ. 26.38కోట్ల రుణాలు పంపిణీచేయనున్నారు. జిల్లా మహిళా సంఘాల ఉత్తమ పనితీరుకు ఇది నిదర్శనమని అధికారులు పేర్కొంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

జిల్లాలో 2023 డిసెంబరు నుంచి ఇప్పటివరకు 22,997 సంఘాలకు రూ.66.78కోట్ల విలువైన వడ్డీలేని రుణాలను అందించామని డీఆర్‌డీఏ అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ జిల్లాలో అత్యధికంగా 4,24,400 మంది మహిళలకు చీరలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మహిళల స్వయం ఉపాధికి, జీవనోపాధుల కల్పనకూ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దీన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవడం వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని

- మిగతా 8వ పేజీలో...

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌డే

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకే పోలీస్ గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్టు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 33 మంది నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల వినతులపై స్పందించి వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజల ఫిర్యాదులు తీసుకునేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తోందని, ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

రోడ్ల నిర్మాణానికి రూ.500కోట్లు

ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.500కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. సోమవారం దేవరకొండలో విలేకరులతో మాట్లాడుతూ, నియోజకవర్గంలో రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించేందుకు రూ.3కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. నియోజకవర్గంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సమభావన మహిళలకు ఇందిరమ్మ మహిళాశక్తి చీరలు, రుణాలు మంజూరు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో 5,763 సమభావన సంఘాలకు, 61,204 మంది సభ్యులకు ఇందిరమ్మ మహిళాశక్తి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండలో ప్రభుత్వ ఆస్పత్రిని 200 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీలో రూ.30కోట్లతో కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేస్తున్నట్టు తెలిపారు. విద్య, వైద్యం, రవాణా, ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

స్వర్ణోత్సవాలకు 1,200 విగ్రహాలు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



గాంధీ జ్ఞానప్రతిష్ఠాన్ స్వర్ణోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): లంగర్ హౌస్ బాపు ఘాట్‌లో ప్రభుత్వం నిర్మించనున్న అతిపెద్ద గాంధీ విగ్రహానికి సంఘీభావంగా మిర్యాలగూడ నుంచి 1,200 విగ్రహాలు సేకరించనున్నట్టు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డితో కలిసి స్వర్ణోత్స పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వర్ణోత్సవాల సందర్భంగా త్వరలో పట్టణంలో 1,200 గాంధీ విగ్రహాలు, చరకాలను ప్రదర్శిస్తామన్నారు. అంతేగాక గ్రామ స్వరాజ్యం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సదస్సులు నిర్వహిస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రపంచలోనే ఎత్తయిన గాంధీ విగ్రహాన్ని నిర్మిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఒక అడుగు గాంధీ విగ్రహాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. లక్ష విగ్రహాలు సేకరించి హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో విగ్రహాల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం తిరిగి సేకరించిన చోటుకే పంపుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్‌రెడ్డి, గాంధారి ప్రభాకర్, సతీష్ నేత, శ్రీనివాస్‌గౌడ్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి, అనుముల మధుసూధన్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

జడ్పీ పరిధిలో ఇవేం సర్దుబాట్లు!

మునుగోడు నియోజకవర్గంలోని ఓ మండలంలో జడ్పీహెచ్ఎస్‌కు జూనియర్ అసిస్టెంట్ లేదా ఆఫీస్ సబార్డినేట్‌ను కేటాయించాలని కోరుతూ ఓ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ జిల్లా పరిషత్ సీఈవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆ పాఠశాల 2002లో అప్‌గ్రేడ్ కాగా, 23 ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్‌ను గానీ, పీఈటీని గానీ, ఆఫీస్ సబార్డినేటర్ పోస్టుగానీ మంజూరు చేయలేదు. విద్యాశాఖ సూచనలు, జీవోల ప్రకారం నాన్‌టీచింగ్ స్టాఫ్ సర్దుబాటులో భాగంగా జిల్లా పరిషత్ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అయితే ఇదే నియోజకవర్గంలోని పక్క మండలంలోని మరో గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో రికార్డ్ అసిస్టెంట్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు అదనంగా ఉన్నాయి. ఆ పాఠశాలకు అధిక పోస్టులు కేటాయించిన జడ్పీ అధికారులు ఇతర పాఠశాలల్లో సర్దుబాటుకు మాత్రం సరిగా నిర్ణయాలు తీసుకోవడం లేదు. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గంలోని మరో పాఠశాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

- పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకాలు ఆగమాగం
- అవసరం ఉన్న చోట తక్కువ, అవసరం లేని చోట ఎక్కువ



నల్లగొండ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకాలు ఆగమాగంగా మారాయనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయా పాఠశాలల్లో నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను అవసరం ఉన్న చోట కేటాయించి, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న చోట తక్కువ మంది సిబ్బందిని సర్దుబాటు చేయాలి. అయితే అందుకు విరుద్ధంగా జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సిబ్బందిని సర్దుబాటు చేయడంతో పాఠశాలల నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఉన్నత పాఠశాల్లో బోధనేతర సిబ్బంది అంటే ప్రధానంగా జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్ ఉంటారు. ఆయా పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన చేస్తుండగా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనేతర సిబ్బందిని సర్దుబాటు చేయాలి. కానీ, జిల్లా పరిషత్ అధికారులు తోచిన విధంగా ఆయా పాఠశాలలకు పోస్టింగ్‌లు ఇచ్చేశారు. కనీసం సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి కూడా ఎలాంటి సమాచారం తీసుకోవడం లేదు. పాఠశాలల సమాచారాన్ని పరిశీలించిన తరువాతనే పోస్టింగ్‌లు ఇస్తే అక్కడ బోధనేతర సిబ్బంది పాలనాపర పనులు చక్కబెట్టడంతోపాటు ప్రధానోపాధ్యాయులకు సహాయ సహకారిగా ఉండేవారు. కానీ అందుకు విరుద్ధంగా జడ్పీ అధికారులు వ్యవహరించడంతో పాఠశాలల్లో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.

59 పోస్టుల భర్తీ సమయంలో

జిల్లా పరిషత్ పరిధిలో సుమారు 150 వరకు కారుణ్య నియామకాల పోస్టులు ఖాళీగా ఉంటూ వస్తున్నాయి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి చనిపోయిన సమయంలో వారి కుటుంబంలోని ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తారు. అయితే అత్యధికంగా ముఖ్యమైన పోస్టులన్నింటినీ గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ద్వారా భర్తీ చేస్తుండటంతో కారుణ్య నియామకాలకు పూర్తిగా అటెండర్ పోస్టులు మాత్రమే మిగులుతున్నాయి. దీంతో ఆయా సెక్షన్లలో పనిచేసిన ఉద్యోగులు మరణించిన సమయంలో ఖాళీలు భర్తీ చేసేందుకు జిల్లా పరిషత్ అధికారులు పలుమార్లు నోటిఫికేషన్ ఇచ్చినా అటెండర్ పోస్టులు కావడంతో చాలా మంది ముందుకు రావడం లేదు. ఉన్నత చదువులు చదివినవారు కారుణ్య నియామకాల భర్తీ సమయంలో అటెండర్ పోస్టుగాక జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఇస్తే విధుల్లో చేరుతామని స్పష్టం చేస్తున్నారు. దీంతో కారుణ్య నియామకాల పోస్టుల భర్తీ సమస్యగా మారింది. దీంతో జడ్పీ అధికారులు సుమారు 59 పోస్టులను జూనియర్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేశారు.

అటెండర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి

కారుణ్య నియామకాలకు సంబంధించి అటెండర్ పోస్టులను భర్తీ చేయడం కోసం జిల్లా పరిషత్..

- మిగతా 8వ పేజీలో...

నేడు మూడో విడత వడ్డీలేని రుణాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి




వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు, అధికారులు

నల్లగొండ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక మహిళ సంఘాలకు మంగళవారం మూడో విడత వడ్డీలేని రుణాలు మంజూరు చేయనున్నట్టు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో జిల్లాకు అత్యధికంగా రూ.26.34కోట్లు రుణాల కింద మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అని నియోజకవర్గాల్లో మూడో విడత వడ్డీలేని రుణాల పంపిణీ సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో చీరల పంపిణీకి 3.66లక్షల చీరలు వచ్చాయని, ఇప్పటికే 3లక్షలు పంపిణీ చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ కలెక్టరేట్): స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో 70 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు ఉండదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం 70 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 39 రెవెన్యూ శాఖకి 31 వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్మికుల బీమా పెంపుపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి



నకిరేకల్‌లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

నకిరేకల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి అరెస్ట్ చేసిన మావోయిస్టులను కోర్టులో హాజరుపర్చాలని ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకుడు పల్సా యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నకిరేకల్ ప్రధాన సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, ఆదివాసులను ఎన్‌కౌంటరే చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగపర, చట్టపర నియమాలను ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఇది సరైందికాదన్నారు. ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమురయ్య, నాయకులు గొండ్యాల సైదులు, జహీరాబేగం, బొల్లికొండ లింగయ్య, చెట్టిపల్లి కాశీరామ్, బెల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం.. పుణ్యఫలం

- దీక్షస్వాములకు అన్నదాన వితరణ చేస్తున్న దాతలు
- నల్లగొండ పట్టణంలో నిత్యం 1500 మంది స్వాములకు భిక్ష

6



30న యూటీఎఫ్ జిల్లా సమావేశం

నల్లగొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండల కేంద్రంలో ఈనెల 30న టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమాళ్ల వెంకటేశం తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సమావేశానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వ విద్యబలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పీఆర్‌సీ సాధనకు భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్రా శేఖర్‌రెడ్డి, ఎడ్ల సైదులు, పిన్నం వీరాచారి, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదలు, మురళయ్య, నరసింహమూర్తి, దాసరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా జనార్ధన్



జనార్ధన్

నల్లగొండ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) జిల్లా నూతన అధ్యక్షుడిగా నిమ్మనగోటి జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేశ్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా తంతెనపల్లి సైదులు వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అర్రూరి జానయ్య, రాష్ట్ర కార్యదర్శులు బెజవాడ సూర్యనారాయణ, దొడ్డేని సాయిబాబు, ముప్పిడి మల్లయ్య, గడ్డం జానకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

మోటకొండూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): తాటిచెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికుడు గాయపడ్డాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండలకేంద్రంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన వంగాల చంద్రమౌళి సోమవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి కిందికి దిగుతున్న క్రమంలో మోకు జారి చెట్టుపై నుంచి కింద పడ్డాడు. నడుము, తల, వెన్నుపూసకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు అతనిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

అనారోగ్య సమస్యలు తాళలేక ఆత్మహత్య

రాజాపేట, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం నెమిల గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నెమిల గ్రామానికి చెందిన ఇంద్రపాల శంకరయ్య(48) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురికాగా బైపాస్ సర్జరీ జరిగింది. దీంతో పాటు కుడి కాలు రెండు వేళ్లు తొలగించారు. మరో వేలు కూడా దెబ్బతిన్నది. అనారోగ్య సమస్యలు, నొప్పి భరించలేక జీవితంపై విరక్తిచెంది ఆదివారం ఇంటివెనుక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అపస్మారక స్థితికి చేరుకున్న ఆయనను తల్లి బాలమ్మ గుర్తించి భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స తర లించారు. అక్కడ నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. శంకరయ్య భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

చికిత్సపొందుతూ మహిళ మృతి

భానుపురి, ఆత్మకూర్(ఎస్): భర్త కొట్టడంతో ఆవేశంలో ఎలుకల మందు తాగిన మహిళ చికిత్సపొందుతూ మృతిచెందింది. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని కందగట్ల ఆవాస ప్రాంతం మంగళితండాకు చెందిన లూనావత్ సుజాత(29), భర్త నరేష్ తరచూ గొడవ పడుతున్నారు. నరేష్ శనివారం సాయంత్రం సుజాతను కొట్టడంతో ఆవేశంతో ఆమె ఎలుకల మందు తాగింది. ద్విచక్రవాహనంపై సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి తీసుకెళ్లారు. సుజాత పరిస్థితి విషమంగా ఉందని, తమ వద్ద ఆక్సిజన్ లేదని అంబులెన్స్‌లో ఆదివారం మధ్యాహ్నం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం సాయంత్రం ఆమె మృతిచెందింది.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



పంతంగి టోల్‌గేట్ వద్ద బస్సును పరిశీలిస్తున్న అధికారులు

చౌటుప్పల్ రూరల్ నవంబరు 24: నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రిభువనగిరి జిల్లా రవాణాశాఖ అధికారి సాయికృష్ణ హెచ్చరించారు. మండల పరిధిలోని పంతంగి టోల్‌గేటు వద్ద సోమవారం పలు టూరిస్ట్ స్లీపర్ బస్సులను తనిఖీ చేశారు. ఫిట్‌నెస్, అత్యవసర డోర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ఇటీవల తరుచుగా జరుగుతున్న బస్సు ప్రమాదాల నేపథ్యంలో స్లీపర్ బస్సులను తనిఖీ చేస్తున్నట్టు తెలిపారు. మానవ తప్పిదాలు, బస్సుల నాణ్యత విషయంలో సరైన జాగ్రతలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బస్సులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎంవీఐలు తనికెళ్ళ అనంద్, ఎండీ. ఇమ్రాన్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భువనగిరి రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన ఎడ్ల రాంబాబు పాడిగేదె రోజు వారిగా పొలం గట్టుపై మేస్తుండగా సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. సుమారు రూ.1.50లక్షల విలువైన గేదె మృతిచెందడంతో జీవనోపాధి కోల్పోయానని, తనను ఆదుకోవాలని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి దేహశుద్ధి

కొండమల్లేపల్లి, నవంబరు 24,(ఆంధ్రజ్యోతి): దురుసుగా ప్రవర్తించిన ఓ యువకుడికి మహిళ దేహశుద్ధి చేసింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలకేంద్రంలో సోమవారం జరిగింది. స్థానిక చౌరస్తాలోని ఓ ఫొటో స్టూడియోకు భార్యభర్తలు ఫొటో దిగడానికి వచ్చారు. ఈ క్రమంలో ఫోన్ రావడంతో భర్త బయటికి వెళ్లాడు. అతని భార్య పట్ల స్టూడియోలో పనిచేసే యువకుడు దురుసుగా మాట్లాడాడని సదరు మహిళ భర్తకు చెప్పింది. ఈ విషయం చుట్టుపక్కల వారికి తెలియడంతో అక్కడికి వచ్చిన ప్రజలు యువకుడికి దేహశుద్ధి చేశారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

జీవో 46 బీసీలకు గుదిబండ

మిర్యాలగూడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలకోసం తెచ్చిన జీవో నెం.46 బీసీ వర్గాల మెడకు గుదిబండగా మారిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్‌అన్నారు. సోమవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని 869 గ్రామపంచాయతీల్లో 2019లో బీసీలకు 164 రిజర్వ్ అయ్యాయన్నారు. ప్రస్తుతం బీసీలకు 140 మాత్రమే రిజర్వు అయ్యాయన్నారు. గతంలోకంటే 24 స్థానాలను తగ్గించడం బాధాకరమన్నారు. రిజర్వేషన్ల అమలులులో రొటేషన్ విధానంతో బీసీలు చాలా నష్టపోయారన్నారు. ఎన్నో ఏళ్లుగా దామాషా పద్ధతిన అన్నిరంగాల్లో బీసీలకు వాటాకోసం ప్రజలు పోరాడుతున్నా రాజకీయ పార్టీల్లో చలనం లేదన్నారు. బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం తక్కువైనా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన 42శాతం రిజర్వేషన్లను అమలు కానీయకుండా కుట్రలకు పాల్పడ్డారని అన్నారు. ఓట్లకోసం బీసీల పాట పాడుతున్న వివిధ పార్టీల నేతలు తెర వెనుక రాజకీయం చేస్తూ బీలకు ద్రోహం చేస్తున్నారని చెప్పారు. బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న నరేంద్ర మోదీ, రాష్ట్ర బీజేపీ నాయకులు దీనికి బాధ్యత వహించాలన్నారు. స్థానిక సంస్థలకోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.46 బీసీల రిజర్వేషన్లకు ఎసరు పెట్టిందన్నారు. బీసీలు ఎమ్మెల్యేలు కాదుకదా సర్పంచ్, వార్డు సభ్యులుగా కూడా గెలవకుండా నిలువరించేందుకే అగ్రకుల పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు.

కొండమల్లేపల్లి: బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న జీవో నెం.46ను రద్దు చేసి బీసీలకు న్యాయబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ కల్పిస్తామని ఆర్డినెన్స్ జీవో చట్టసభల్లో బిల్లు ఆమోదం చేసి కేంద్రంపై ఒత్తిడి తేకుండా అభివృద్ధి నిధుల పేరుతో జీవో నెం.46ను తీసుకొచ్చి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని తెలుపుతూ ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏ. కైసర్‌ఖాన్, కోట్ల జగదీష్, బొడిగ శంకర్‌గౌడ్, ఏరుకొండ రాము, భూతరాజు భరత్, చిలువేరు శ్రీధర్, గిరి, వెంకట్, రజనీకాంత్, మల్లేష్, యాదయ్య, నూతనగంటి జగన్, తోటపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సంఘం నాయకులు

అన్నదానం.. పుణ్యఫలం



- దీక్షస్వాములకు అన్నదాన వితరణ చేస్తున్న దాతలు
- ఎన్ఆర్ఐ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం
- పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పాలు పంచుకుంటున్న దాతలు
- నల్లగొండ పట్టణంలో నిత్యం 1500 మంది స్వాములకు భిక్ష

అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అన్నదానం గొప్ప దానం.. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం గొప్ప సేవ. ఈ పుణ్యం ఎన్ని యజ్ఞాలు చేసినా రాదని పూర్వీకులు చెప్పేవారు. సంపాదించిన దాంట్లో కొంత పేదలకు, స్వాములకు సేవ చేసే కార్యక్రమంలో పలువురు దాతలు భాగస్వాములవుతున్నారు. ఆర్థిక స్థోమత కలిగిన వారు ఏదో ఒక రూపంగా దానం చేస్తున్నారు. పట్టణంలోని హనుమాన్, శివ, దుర్గా మాత, అయ్యప్ప భక్తులు మాలధారణతో 41రోజులు దీక్షలు చేస్తున్నారు. దీక్షలు చేపట్టిన వారు స్వయంగాగాని, స్వాములు ఏర్పాటు చేసే భిక్ష స్వీకరించాలి. దీక్షలో ఉన్న స్వాములకు భిక్ష చేయించేందుకు చాలా మంది దాతలు ముందుకు వచ్చి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, నల్లగొండ

నల్లగొండ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ మాలె సతీష్‌రెడ్డి సొంత ఖర్చులతో రామగిరిలోని ఆర్యసమాజ మందిరంలో ప్రత్యేకంగా షెడ్ ఏర్పాటు చేసి నిత్య భిక్ష చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు సుమారు 800మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. 15 రోజుల నుంచి ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. ఇలా 41రోజుల పాటు నిత్య భిక్ష వితరణ చేయనున్నారు. ప్రస్తుతం కన్నెస్వామి మాల ధరించిన సతీష్‌రెడ్డి అయ్యప్పస్వామి భక్తుడు. అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నప్పుడే స్వాములకు అన్నదానం చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడువుగా 41రోజులకు సరిపడా కూరగాయలు, బియ్యం, పప్పు దినుసులు, వంట మనుషల ను ఏర్పాటు చేసి స్వాములకు భిక్ష చేయిస్తున్నారు.

ఇంకా కొన్ని ప్రాంతాల్లో

నల్లగొండ పట్టణంలోని పానగల్లు శివారులో కట్టంగూరు రోడ్డులోని శంకర్ గోషాలలో ఈ నెల 22వ తేదీ నుంచి నిత్య అన్నదానం కార్యక్రమం మొదలైంది. డిసెంబరు 22వ తేదీ వరకు కొనసాగనుంది. ఇక్కడ ప్రతిరోజూ 200మందికి అన్నదానం చేస్తున్నారు. శ్రీనగర్‌కాలనీలోని కాలనీవాసులు ప్రత్యేకంగా భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 150 మంది భక్తులు ఇక్కడ భిక్ష చేస్తున్నారు. తులసీనగర్ భక్తాంజనేయస్వామి దేవాలయంలో కూడా హనుమాన్ భక్తులకు భిక్ష కార్యక్రమం కొనసాగుతోంది. కొందరు హనుమాన్ భక్తులు కలిసి దీక్షలో ఉన్న భక్తుల కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భక్తులకు ముందుగా టోకెట్లు ఇస్తారు. గొల్లగూడలోని బాల ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శబరి గిరీషా భక్త బృందం ఆధ్వర్యం లో అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఇక్కడ కూడా కొందరు స్వాములు కలిసి రోజూ సుమారు 200మంది అయ్యప్ప మాలదారణ చేసిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం డిసెంబరు 16వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

స్వామి ఆశీస్సులతోనే భిక్ష వితరణ



అయ్యప్ప స్వాములకు భిక్ష వితరణ చేయడం సంతోషంగా ఉంది. ఉన్న దాంట్లో కొంత వరకు పేదలకు అందించాలనే ఉద్దేశంతో అన్నదానం చేస్తున్నా. ఆర్య సమాజమందిరంలో ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేసి ప్రతిరోజూ సుమారు 800 మంది భక్తులకు, పేదలకు అన్నదాన వితరణ చేస్తున్నా. మధ్యా హ్నం 12గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. అయ్య ప్ప స్వామి ఆశీస్సులతో భవిషత్తులో కూడా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తా.

- మాలె సతీష్‌రెడ్డి, ఎన్ఆర్ఐ అన్నదాత.

అన్నదాన వితరణ చేయడం సంతోషం



స్వాములకు అన్నదానం చేయడం వల్ల పుణ్యలభిస్తుంది. గతంలో స్వాములే దీక్ష చేసే వారికి ప్రతి రోజూ ఒకరు భిక్ష ఏర్పాటు చేసే వారు. ఎన్ఆర్ఐ మాలె సతీష్‌రెడ్డి నెల రోజుల పాటు స్వాములందరికీ మధ్యాహ్నం అన్నదాన వితరణ చేయడం గొప్ప విషయం. స్వామివారి అశీస్సులతోనే ఈ సేవ చేస్తున్నారు.

- గుర్రం వెంకటేశం, గురుస్వామి.

వ్యవసాయ కళాశాలకు భూసేకరణ సర్వే పూర్తి

- కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమం
- బాధిత రైతులను ఆదుకుంటామని మంత్రి ఉత్తమ్ హామీ

హుజూర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని మగ్దుమ్‌నగర్ ప్రాంతంలోని వ్యవసాయ కళాశాల నిర్మాణానికి భూసేకరణ సర్వే పూర్తి చేశారు. దీనిపై ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. దీంతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి మార్గం సుగుమమైంది. మగ్దుమ్‌నగర్‌లోని 1041 సర్వే నెంబర్‌లో వ్యవసాయ కళాశాల నిర్మించనున్నారు. రెండు నెలలుగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు భూసేకరణకు సంబంధించి సర్వే చేశారు. 50ఏళ్లుగా సన్న, చిన్నకారు రైతులు 1041 సర్వే నెంబర్‌లో భూములు సాగు చేసుకుంటున్నారు. 270 మంది రైతులు తమ వివరాలు అధికారులకు అందజేశారు. ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వే పూర్తిచేశారు. వ్యవసాయ కళాశాలకు సేకరిస్తున్న భూమి సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని రైతులు అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి నష్టపరిహారం విషయంలో న్యాయం చేయాలని అభ్యర్థించారు. బాధిత రైతులను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌లోపే భూసేకరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. సర్వే ఆధారంగా రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 1041 సర్వే నెంబర్‌లోని 270 ఎకరాలకు సంబంధించి మగ్దుమ్‌నగర్ గ్రామం సుమారు 40 ఎకరాల్లో విస్తరించి ఉండగా మిగిలిన 230 ఎకరాల సాగు భూమిని ప్రభుత్వ రైతుల నుంచి కొనుగోలు చేయనుంది.

భవన నిర్మాణానికి రూ.124 కోట్లు మంజూరు

వ్యవసాయ కళాశాల నిర్మాణానికి రూ.124 కోట్లు మంజూరు చేస్తూ గత నెల 22న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి వెళ్లే రహదారి పక్కన మగ్దుమ్‌నగర్ గ్రామం కుడి, ఎడమ వైపు వ్యవసాయ భూములున్నాయి. పట్టణానికి అతి సమీపంలో ఉండడం, రవాణా సౌకర్యం మెరుగ్గా ఉండడంతో 1041 సర్వేలోని భూమి ఎంపికచేశారు. పాలకవీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్ళచెరువు మండలాల్లో కళాశాల నిర్మించేందుకు అనేక స్థలాలు పరిశీలించిన అధికారులు చివరికి మగ్దుమ్‌నగర్‌లోని ప్రభుత్వ భూమిని ఎంపిక చేసి, సర్వే పూర్తి చేశారు.



సర్వే వివరాలు పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు(ఫైల్)

వ్యవసాయ కళాశాల భూసేకరణ సర్వే పూర్తి

హుజూర్‌నగర్ ప్రాంతంలోని మగ్దుమ్‌నగర్‌లో వ్యవసాయ కళాశాల భూసేకరణకు సర్వే పూర్తి చేశాం. త్వరలోనే భూసేకరణపై నోటిఫికేషన్ జారీ చేసే అవకాశముంది. సర్వే నివేదికను ఉన్నతాధికారులకు అందజేశాం. నోటిఫికేషన్ అనంతరం త్వరలోనే పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. రైతులకు పూర్తి న్యాయం చేస్తాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదు.

• శ్రీనివాసులు, హుజూర్‌నగర్ ఆర్డీవో

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు మహిళ ఫిర్యాదు

మిర్యాలగూడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): తనను కులం పేరుతో దూషించి, పంట పొలాన్ని దౌర్జన్యంగా కోసుకపోయిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రామాంజి జ్యోతి కోరారు. సోమవారం ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మునిసిపాలిటీలో శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్న తనకు యాద్గార్‌పల్లి రెవెన్యూ శివారులో సర్వేనెంబరు 129/73లో 0.34 భూమి వారసత్వంగా వచ్చిందన్నారు. ఈ భూమిని సాగు చేసుకుంటుండగా ఈ నెల 16 తేదీరాత్రి యాద్గార్‌పల్లికి చెందిన ఇరగదిండ్ల నాగమ్మ, ఇరగదిండ్ల నాగేష్, ఇరగదిండ్ల నాగేష్, కుంచం దేవిలు మరో 10 మందితో వచ్చి కోతమిషన్‌తో పొలం కోస్తున్నారని తెలిసి తాను, తన కుమారుడితో పొలం వద్దకు వెళ్లగా కులం పేరుతో దూషించి తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టి చంపబోయారన్నారు. దీంతో తీవ్ర అస్వస్థతకు గురై 10రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు వివరించారు. తనపై దాడి చేసి కొట్టి కులం పేరుతో దూషించి, తన పంటను దౌర్జన్యంగా కోసుకవెళ్లిన వారిపై చర్య తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

ఇద్దరు అదృశ్యం

చౌటుప్పల్ రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో ఇద్దరు యువకులు అదృశ్యమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాలూరుకు చెందిన బుద్దేపు ఏడుకొండల్ స్థానిక దివీస్ పరిశ్రమలో పనిచేస్తూ మండలంలోని అంకిరెడ్డిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 9వ తేదీన నుంచి కన్పించకుండా పోయాడు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి రమణమ్మ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదే విధంగా చౌటుప్పల్ పట్టణంలోని మార్కండేయనగర్ కాలనీకి చెందిన పూలోజు కృష్ణమాచారి ఈ నెల 22వ తేదీ నుంచి కన్పించడం లేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య అరుణ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అజయ్ భార్గవ్ తెలిపారు.

ధాన్యం తూకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

వేములపల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ధాన్యం కాంటాల్లో అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి వి. శ్రీనివాసులు అన్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులోని రైస్ మిల్లుల వద్ద గల శాంతి వేబ్రిడ్జి, శ్రీరామ వేబ్రిడ్జిలతోపాటు శ్రీలక్ష్మీరైస్ మిల్లులోని వేబ్రిడ్జిలను సోమ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాల విషయంలో రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని మోసగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం తూకాల్లో అవకతవకలు జరిగితే తమకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. వే బ్రిడ్జిలపై తనిఖీ చేసి అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



వేబ్రిడ్జి వద్ద తనిఖీ చేస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు

గంజాయి పట్టివేత

పెన్‌పహాడ్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి వద్ద గంజాయి పట్టుకున్న పోలీసులు అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఎస్‌ఐ గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని చిన్నగారకుంటతండాకు చెందిన ధరావత్ నాగరాజు 1.400 కిలోల గంజాయిని వారం క్రితం విశాఖపట్నం దగ్గర గల సీలేరులో కొనుగోలు చేసి ఇంట్లో దాచుకున్నాడు. సోమవారం చదువు కోసం కోదాడకు వెళ్తున్నాడు. మాచారం గ్రామం వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కన్పించాడు. ఎస్‌ఐ గోపికృష్ణ అతనిని పట్టుకొని బ్యాగులో ఉన్న 1.400 కిలోల గంజాయి సీజ్ చేసి, అతనిని రిమాండ్‌కు తరలించారు.

కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

తిరుమలగిరి(సాగర్), నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు అన్నారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన సీఐటీయూ ద్వితీయ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఎందరో కార్మికులు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 29 చట్టాలను సైతం రద్దుచేసి పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసం పాటుపడడం దారుణమన్నారు. యావత్ కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీ చేయడమే నరేంద్రమోదీ లక్ష్యమని, బీజేపీ పాలనను అంతమొందించేందుకు కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. కార్మికులందరికీ రూ.26వేలు అందించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం మండల నూతన కన్వీనర్‌గా షేక్ చాంద్‌పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీర్, నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు, జటావత్ రవి, వేములకొండ పుల్లయ్యనాయక్, జగదీష్, అలివేలు, తావురియా సర్ధార్, లక్ష్మణ్, శోభ పాల్గొన్నారు.







ధర్మ సోమిరెడ్డి, రామణమ్మ దంపతులు

మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు..

మాకు మీరే దిక్కు సారూ

తమను కుమారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసేందుకు అధికారుల వద్దకు వస్తున్న వృద్ధులు అవస్థ పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి(ఎం) మండలానికి చెందిన యాస రాములమ్మ, ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన ధర్మ సోమిరెడ్డి, రామణమ్మ దంపతులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వేర్వేరుగా వచ్చారు. మా వద్ద ఉన్న ఆస్తిపాస్తులు తీసుకొని, యోగక్షేమాలు పట్టించుకోవడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. 'మాకు మీరే దిక్కు సారూ.. అని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఆరోగ్యం సహకరించక యాస రాములమ్మ కలెక్టరేట్ సమావేశం మందిరంలోనే అరగంట పాటు విశ్రాంతి తీసుకుంది. ధర్మ సోమిరెడ్డి, రామణమ్మ దంపతులు కర్రల సహాయంతో వస్తుండడంతో ప్రజావాణిలో అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారు చలించిపోయారు.

• ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ యాదాద్రిభువనగిరి.



కలెక్టరేట్ సమావేశం మందిరంలోనే విశ్రాంతి తీసుకుంటున్న యాస రాములమ్మ

నవ్వుతూ.. నవ్విస్తూ...

» విచిత్ర వేషధారణలో రీల్స్ » రీల్స్‌తో హాస్యం పండిస్తున్న సజ్జూ



(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ)

విచిత్ర వేషధారణతో నవ్వుతూ...నవ్విస్తూ.... అందరినీ ఆనందింపజేస్తున్నాడు మిర్యాలగూడకు చెందిన సజ్జూ. తన వేషధారణతో టౌన్‌లోని ప్రజలను, యూట్యూబర్స్‌ను, ఇన్‌స్టాగ్రాంలో ఫాలోయర్స్‌ను నవ్విస్తున్నాడు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సజ్జూ. చిన్నతనంలో రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయాడు. పదేళ్లకే డయాబెటీస్ బారిన పడ్డాడు. తల్లి జరీనాబేగం, అన్న ముజాయిద్దీన్‌తో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. కుటుంబం గడవకపోవడంతో 10 తరగతితో చదువు మానుకుని స్నేహితుల సహకారంతో రెండేళ్లుగా రీల్స్ చేస్తూ వస్తున్నాడు. మిర్యాలగూడ సీతారాంపురంలో సజ్జూ కుటుంబం ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. వివిధ విచిత్ర వేషధారణలో తన హావభావాలను చేసిన వీడియో రీల్స్ చూసి జనం కడుపుబ్బా నవ్వుకుంటున్నా తన కడుపు నిండే దారి కనపడటం లేదని సజ్జూ వాపోతున్నాడు.

ఇన్‌స్టాలో లక్షా 30 వేల మంది ఫాలోవర్లు




తను జనరల్‌గా చేసే రీల్స్‌తో పాటు పండగలకు సంబంధించి ప్రత్యేకమైన డ్రెస్‌తో రీల్స్ చేయడం వల్ల వీక్షకుల్లో నవ్వులు పూయిస్తున్నాడు. రెండేళ్ల కాలంలో ఎక్కువ మంది వీక్షకులను సంపాదించాడు. ఇన్‌స్టాలో తనకు లక్షా 30 వేల మంది ఫాలోయర్స్, లక్షల్లో వ్యూస్ ఉన్నట్లు చెప్పారు. రీల్స్ యూట్యూబ్‌లో పెట్టడం వల్ల నెలకు 15-20 వేల వరకు ఆదాయం వస్తుందని అంటున్నాడు సజ్జూ.

ఆదరించండి : సజ్జూ



మొదటి సారి పాయింట్ కింద కట్ చేసుకుని బయట వచ్చిన సమయంలో జనాలు చూసే చూపులతో భయపడ్డా. కానీ ఆ రీల్‌కు మంచి వ్యూస్ వచ్చాయి. చూడగానే నవ్వుపుట్టేలా రకరకాల డ్రెస్‌లు వేస్తూ పట్టణంలో జనం మధ్య తిరుగుతూ అనేక రకాల వీడియోలు చేస్తున్నా. ఇన్‌స్టాలో 1.30 లక్షల మంది, యూట్యూబ్‌లో 13 వేల మంది ఉన్నారు.

చెక్కు చెదరని కట్టడాలు



బాపన్‌కుంట గెస్ట్ హౌజ్ (అజీంఘడ్)

» సజీవంగా నిజాం నాటి ఆనవాళ్లు
» చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన 'డిండి'
» సాగు, తాగునీటిని అందిస్తున్న ప్రాజెక్టు

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతం నిత్యం కరువు, కాటకాలతో అల్లాడేది. ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగు నీరు అందించాలని అప్పటి హైదరాబాద్ నిజాం నవాబు మేరు ఉస్మాన్ అలీఖాన్ సంకల్పించారు. ఆయన ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన డిండి ప్రాజెక్టుకు, పరిసర ప్రాంతాల్లో నిర్మించిన కట్టడాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా దర్శనమిస్తున్నాయి. 85 సంవత్సరాలు దాటుతున్నా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా ఉంచుతోంది.

- (ఆంధ్రజ్యోతి,డిండి)

నిత్యం కరువు, కాటకాలకు గురవుతున్న నల్లగొండ ప్రజలకు సాగునీరు అందించి ఆదుకునేందుకు కృష్ణానదికి ఉపనది అయిన దుందుబి నదిపై ప్రాజెక్టు నిర్మించాలని హైదరాబాద్ నవాబు అసబ్‌జాహి వంశానికి చెందిన చివరి 7వ నిజాం నవాబు మేరు ఉస్మాన్ అలీఖాన్ నిర్ణయించారు. తన ప్రభుత్వంలోని ప్రఖ్యాత ఇంజనీర్ ఖాజా అజీముద్దీన్‌ను డీపీఆర్ సిద్ధం చేయాలని సూచించారు. ఉస్మాన్ అలీఖాన్ ఆదేశాల మేరకు మార్చి 1940లో ప్రారంభించిన డిండి ప్రాజెక్టు పనులను జూలై 1943లో ఖాజా అజీముద్దీన్ పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.34.36 లక్షలు వెచ్చించారు. డిండి ప్రాజెక్టు ద్వారా 12500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. 19 గ్రామాలకు చెందిన ప్రజలు నేటికి సాగునీటిని వినియోగించుకుంటున్నారు. ప్రాజెక్టు నిర్మించి 85 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎంతటి వరదనైనా తట్టుకొని నిలబడింది.

ఎంతో మందికి ఆతిథ్యమిచ్చిన విశ్రాంతి భవనం

డిండి ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు చేయగా మిగిలిన నగదుతో అప్పటి ఇంజనీర్ ఖాజా అజీముద్దీన్ డిండి,బాపన్‌కుంట అతిథిగృహాలను నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. డిండి రిజర్వాయర్ ఒడ్డున నిర్మించిన విశ్రాంతి భవనం ముందు నిలబడి నీటితో నిండి ఉన్న డిండి ప్రాజెక్టు అందాలను వీక్షించవచ్చు. శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న ఈ విశ్రాంతి భవనంలో ఎంతోమంది సేద తీరారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ దేవేందర్‌గుప్తా శ్రీశైలం దైవ దర్శనార్థం వెళ్తూ రెండు పర్యాయాలు ఈ విశ్రాంతి భవనంలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, గవర్నర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసిన మంత్రులతో పాటు తెలంగాణ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అతిథిగృహంలో ఆగి విశ్రాంతి తీసుకున్నారు. పూర్తిగా సున్నం, ఇసుకతో నిర్మించిన ఈ భవనం నేటికీ చెక్కు చెదరలేదు.

ఆకట్టుకుంటున్న బాపన్‌కుంట అతిథి గృహం

డిండి మండల కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో బాపన్‌కుంట వద్ద ఈ అతిథిగృహాన్ని నిర్మించారు. దీనినే అజీంఘడ్ అని కూడా పిలుస్తుంటారు. మూడు వైపులా ఈ గెస్ట్‌హౌస్‌ను బాపన్‌కుంట నీరు ఆవరించి ఉంటుంది. దుర్గాన్ని (కోట)ను పోలి ఉండే విశ్రాంతి భవానికి (గచ్చు, సున్నం ఇసుక మిశ్రమం) గ్రానైట్ రాయిని ఉపయోగించి నిర్మించారు. ద్వీప కల్పంగా ఉన్న విశ్రాంతి భవనం ఎత్తయిన ప్రాకారాలతో చూపరులను ఆకట్టుకుంటోంది. విశాలమైన వరండా, డైనింగ్ హాల్, వంటగది వంటి సౌకర్యాలు ఎన్నో ఈ విశ్రాంతి భవనంలో ఉన్నాయి. ఈ ప్రాంత ప్రకృతి సౌందర్యానికి ముగ్దులైన తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు చాలా సినిమాలు ఇక్కడ చిత్రీకరించారు.

తాగునీటి కోసం నిర్మించిన రింగ్ ట్యాంక్..

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి ఉద్యోగులు నివాసం ఉండేందుకు గ్రానైట్ రాయిని వినియోగించి గుండ్రని ఆకృతిలో ట్యాంక్‌ను నిర్మించారు. గ్రామంలోని ఇంజన్‌బావి నుంచి ఆయిల్ ఇంజన్ ద్వారా ఈ ట్యాంకుకు నీటిని అందించి నిజాం ప్రభుత్వంలోని ఉద్యోగుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌కు ఈ నీటిని సరఫరా చేసేవారు. నిర్మాణం చేపట్టి 85 ఏళ్లు కావస్తున్నా నిర్మాణం చెక్కు చెదరకుండా సజీవ సాక్ష్యంగా ఉంది. డిండి ప్రాజెక్టు నిర్మించే సమయంలో నిజాం ప్రభుత్వ ఉద్యోగులకు నివాస గృహాలను డిండి మండల కేంద్రంలో నిర్మించారు. 85 ఏళ్లు గడిచిన నేటికీ అవి చెక్కు చెదరలేదు. నేటికీ ఈ గృహాల్లో సిబ్బంది నివాసం ఉంటున్నారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	583.20 అడుగులు
ఎడమకాల్వకు నీటి విడుదల	4034 క్యూసెక్కులు
కుడికాల్వకు	9500క్యూసెక్కులు
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
సాగర్‌కు నీటి రాక	నిల్
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	1800 క్యూసెక్కులు
వరద కాల్వ	300 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	15,634 క్యూసెక్కులు
మొత్తం గేట్లు	నిల్

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	42.88 టీఎంసీలు
నీటి రాక	1000 క్యూసెక్కులు
నీటి విడుదల	8000 క్యూసెక్కులు

- చింతలపాలెం

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	644.20 అడుగులు
నీటి రాక	722.10 క్యూసెక్కులు
నీటి విడుదల	1031.04 క్యూసెక్కులు

- కేతేపల్లి

శాలిగౌరారం ప్రాజెక్ట్

పూర్తిస్థాయి నీటి మట్టం	21 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	20 అడుగులు
నీటి రాక	నిల్
నీటి విడుదల	నిల్

-శాలిగౌరారం

అండర్ -14 బాలుర క్రికెట్ జిల్లా జట్టుకు శివదీక్షిత్



బొమ్మరబోయిన శివదీక్షిత్

చండూరురూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన శివ దీక్షిత్ ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో ఉత్త మ ప్రతిభ కనబరిచి అండర్ -14 బాలుర క్రికెట్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో ఆదివారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ జట్టును ఎంపికచేశారు. ఈ జట్టులో చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన బొమ్మరబోయిన శివదీక్షిత్ ప్రధాన బౌలర్‌గా ఎంపికయ్యాడు. అదే విదంగా జట్టు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేయడంతో శివదీక్షిత్ తల్లిదండ్రులు బొమ్మరబోయిన సైదులు, కవిత హర్షం వ్యక్తం చేశారు. తన కుమారుడి ఎంపికకు కృషి చేసిన కోచ్‌లకు అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శివదీక్షిత్ మాట్లాడుతూ తనకు తోడ్పాటునందిస్తే బౌలింగ్‌లో రాణిస్తూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ జట్టులో చోటుకు దక్కించుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశాడు.

బాస్కెట్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక



నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

నల్లగొండ స్పోర్ట్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా బాస్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కళాశాల మైదానంలో ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 12మంది క్రీడాకారుల ఎంపిక చేశారు. ఎంపికైన జట్టులో రావెల రేవంత్, జిల్లా పవన్, ఎస్‌కే వాశీక్, చిలువేరు యశ్వత్, మాచర్ల వివేక్‌వర్ధన్, గాలి అగ్నివేశ్, ఆర్.ధునుష్‌నాయక్, ఏసురాయ రాజు, కుంచకూరి స్నేహిత్, విక్రమ్, కె.వేణు, కె.నాగచైతన్య ఉన్నారు. ఆ జట్టు ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున ఈ నెల 27 నుంచి సంగారెడ్డిలలో జరిగే తెలంగాణ రాష్ట్ర సీనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆడనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్‌ఖాన్, రామ్‌ప్రతాప్, కోచ్ దత్తాత్రేయ, సమయుద్దీన్, రమేష్, నజీర్, మేనేజర్ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో తృతీయ బహుమతి

● ప్రతిభ చాటిన కొప్పోలు విద్యార్థినులు

కేతేపల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న కేతేపల్లి మండలంలోని కొప్పోలు జడ్పీ పాఠశాల విద్యార్థినులు తృతీయ బహమతిని సాధించారు. వాలీబాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో కొప్పోలు పాఠశాల విద్యార్థినుల జట్టు పాల్గొంది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాల టీం పోటీల్లో తృతీయస్థానంలో నిలిచింది. పోటీల్లో పాల్గొన్న పాఠశాల జట్టులోని బాలికలను సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుశలవరెడ్డి, వెంకట్‌రెడ్డి, పీఈటీ బంటు రవి తదితరులు పాల్గొన్నారు.

పందెం కోడికి శస్త్రచికిత్స

కోదాడ రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పందెం కోడికి శస్త్రచికిత్స చేసి కాలును అతికించినట్లు సూర్యాపేట జిల్లా కోదాడ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య తెలిపారు. పట్టణానికి చెందిన ఓ రైతు పందెం కోళ్లను సాకుతున్నాడు. సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి కర్రతో కోడిపుంజు కాలుపై కొట్టగా, పిక్క ఎముక విరిగింది. దీంతో విరిగిన ఎముక చర్మం నుంచి బయటకు రావడంతో కోడిపుంజు నడవలేని పరిస్థితి నెలకొంది. గమనించిన రైతు వెంటనే స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువచ్చాడు. పరీక్షించి అత్యవసర శస్త్రచికిత్స ద్వారా విరిగిన ఎముకలకు రాడ్ వేసి అతికించినట్లు పెంటయ్య తెలిపారు. ఇన్‌ఫెక్షన్‌తో కాలు కుళ్లిపోకుండా గాయం ప్రాంతంలో చిన్న రంధ్రం వదిలి కాలు కదలకుండా సిమెంట్ కట్టుతో బ్యాండేజీ వేసినట్లు తెలిపారు. మూడు వారాల అనంతరం పరీక్షించి రాడ్ బయటకు తీస్తామని చెప్పడంతో రైతు సంతోషం వెలిబుచ్చారు. ఈ చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్, హరికృష్ణ పాల్గొన్నారు.

శివకేశవులకు విశేష పూజలు



ఆలయ ముఖమండపంలో మంత్రికి స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో వెంకట్రావు

యాదగిరిగుట్ట, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. ప్రధానాలయంలో స్వయంభూ స్వామిఅమ్మవారికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించిన పూజారులు విష్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమ శాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖ మండపంలో స్ఫటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్సమూర్తులకు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 21,40,613 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.



శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

మంత్రి వెంకట్‌రెడ్డి క్షేత్ర సందర్శన

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యాదగిరిక్షేత్రాన్ని సోమవారం సందర్శించారు. రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణితో కలిసి గర్భాలయంలో స్వయంభువులను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ముఖ మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటం అం దజేశారు. అంతకు ముందు ఆలయ ప్రధానార్చకుడు భట్టర్ సురేంద్రాచార్యులు బృందం మంత్రి కి పూలమాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి కొండపైన ప్రొటోకాల్ కార్యాలయం వద్ద కలెక్టర్ ఎం.హనుమంతరావు, ఆలయ ఈవో వెంకట్రావు కండువా కప్పి, పూలమొక్కతో స్వాగతం పలికారు.

కబడ్డీ బాలికల జిల్లా జట్ల ఎంపిక రేపు

● జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాసాయిపేట హైస్కూల్‌లో పోటీలు

ఆలేరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్స్, సీనియర్స్ కబడ్డీ బాలికల క్రీడా జట్ల ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట హైస్కూల్ క్రీడా మైదానంలో ఈ నెల 26న ఆదర్శ యువజన మండలి సహకారంతో 51వ జూనియర్స్, సీనియర్స్ కబడ్డీ బాలికల క్రీడా జట్ల ఎంపిక చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా సెలక్షన్లకు హాజరయ్యే బాలికలు 25 ఏళ్ల వయస్సు కలిగి, 75 కిలోల లోపు బరువు ఉండాలని తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సీ మెమోతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు. ఎంపికైన జిల్లా జూనియర్ బాలికల జట్టు డిసెంబరు 2 నుంచి 4వ తేదీ వరకు నల్లగొండ జిల్లా హాలియాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు వెల్లడించారు. సీనియర్ బాలికల జిల్లా జట్టు కరీంనగర్ జిల్లాలోని అంబేడ్కర్ స్టేడియంలో 11 నుంచి 14వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్ సెల్ నెంబరు 9848367366 ను సంప్రదించాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయిలో క్రీడాకారుల ప్రతిభ

● వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు



వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు

కోదాడటౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కోదాడకు చెందిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో కోచ్ ఖ్యాతి వివరాలు వెల్లడించారు. వరంగల్‌లో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సూర్యాపేట జిల్లా నుంచి ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు గర్ల్స్ యూత్, జూనియర్, సీనియర్ విభాగంలో పది మంది పోటీల్లో పాల్గొన్నారు. వారిలో 63 కేజీల విభాగంలో పవిత్ర బంగారుపతకం, 69 కేజీల విభాగంలో వి.గౌరి బంగారు పతకంతో పాటు మిగతా వారు ఓవరాల్‌గా ఒక గోల్డ్, సిల్వర్, కాంస్య పతకాలను సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అసోసియేషన్ నాయకులు అభినందించి ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ పాలడుగు ఖ్యాతి, మనోజ్‌కుమార్, ప్రఫుల్‌కుమార్‌లను అభినందించారు. ప్రతిభ చాటిన వారు రాజస్థాన్‌లోని బికానిర్‌లో ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు జరిగే ఖేలో ఇండియా యూనివర్సిటీ 2025 క్రీడల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. కేరళలోని త్రిశూల్‌లో డిసెంబరు 1నుంచి 5వ తేదీ వరకు జరిగే అస్మిత ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్‌గా కోచ్ పాలడుగు ఖ్యాతి నియమితులయ్యారు.

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో కోదాడవాసులు

కోదాడటౌన్: లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో కోదాడవాసులు చోటు సాధించారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జరిగిన మావాషిగేరి కిక్స్‌లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ ఈవెంట్‌లో సుమన్ షాటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోదాడకు చెందిన ఆలేటి సహదేవ్ బ్లాక్ బెల్ట్, సిక్స్త్ డాన్, బి.సైదులు, బ్లాక్ బెల్ట్ షిఫ్త్ డాన్, కుందూరు సూర్య, బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్‌లు పాల్గొన్నారు. 200 మందితో 30 నిమిషాల వ్యవధితో పది లక్షల కిక్స్ పూర్తిచేసి లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. ఈ కార్యక్రమంలో కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి పలువురు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి అంటే అత్యంత ఇష్టం : మంత్రి కోమటిరెడ్డి



అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, విప్ అయిలయ్య

యాదగిరిగుట్టరూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి అంటే తనకు ఎంతో ఇష్టమని, స్వామి ఆశీస్సులతోనే ఇప్పటికి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా కొనసాగుతున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సోమవారం తన నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకువస్తుందన్నారు. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామిని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ డైరెక్టర్ బీర్ల అనిత, రాష్ట్ర మహిళా సహకార సంస్థ అభివృద్ధి కార్పొషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, కలెక్టర్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు అన్నం సంజీవరెడ్డి, నాయకులు బీర్ల శంకర్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, బందారపు భిక్షపతిగౌడ్, మాజీ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్ నాయకులు, కార్యకర్తలు, గురుస్వాములు, కన్నె స్వాములు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా టీఆర్పీ : తీన్మార్ మల్లన్న



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

యాదగిరిగుట్టరూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులు, ప్రయోజనాల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అండగా ఉంటుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మండలంలోని పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీ ఆవరణలో సోమవారం టీఆర్పీ కార్మిక విభాగం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తమ పార్టీ ధ్యేయమని, ఎల్లప్పుడు కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని హరిశంకర్‌గౌడ్, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

రసవత్తరంగా ఖోఖో పోటీలు

● రెండోరోజూ తలపడిన జట్లు



ఖోఖో ఆడుతున్న బాలికలు

చౌటుప్పల్ రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి జడ్పీ హైస్కూల్‌లో 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ -17 బాల బాలికల ఖోఖో పోటీలు రెండోరోజూ సోమవారం రసవత్తరంగా సాగాయి. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన జట్లు పోటీలో తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో గుర్వారావు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ కె.దశరథరెడ్డి, కృష్ణమూర్తి, తోట జయప్రకాశ్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, బిక్కు నాయక్, మాజీసర్పంచ్ బాతరాజు సత్యం, నాయకులు దూడల భిక్షంగౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల రిజర్వేషన్ ఖరారు

ప్రకటించిన మండల అధికారులు

ఆశావహుల్లో ఆనందం

నల్లగొండరూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎ న్నికలకు సంబంధించి సర్పంచుల రిజర్వేషన్లపై ఉత్కంఠ వీడింది. ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వేషన్ల జాబితాను నల్లగొండ ఆర్డీవో విడుదల చేసినట్లు ఎంపీడీవో యాకూబ్ నాయక్ సోమవారం తెలిపారు.

నల్లగొండ మండలంలోని 31 గ్రామపంచాయతీలు ఉండగా దొనకల్, పెద్దసూరారం, కంచనపల్లి, రెడ్డికాలనీ(ఎస్సీ మహిళ), అప్పాజీపేట, కాకు లకొండారం, ముషంపల్లి (బీసీ మహిళ), అన్నెపర్తి, చిన్నసూరారం, ఖుదావానిపూర్, కొత్తపల్లి, ఎం.దోమలపల్లి, మేళ్లదుప్పలపల్లి, పాతూరు, రంగారెడ్డినగర్ (జనరల్ మహిళ) అన్నారెడ్డిగూడెం, గుండ్లపల్లి, ఖాజీరామారం, వెలుగుపల్లి (ఎస్సీ జనరల్), అనంతారం, దండెంపల్లి, తొరగల్, రసూల్‌పురం(బీసీ జనరల్), జిచెన్నారం, బుద్ధారం, చందనపల్లి, చెన్నుగూడెం, దీపకుంట, జీకేఅన్నారం, నర్సింగ్‌బట్ల, రాములబండ (జనరల్)లను రిజర్వేషన్ కేటాయించారు.

తిప్పర్తి మండలంలో

తిప్పర్తి మండలంలో సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లను ప్రకటించినట్లు తిప్పర్తి ఎంపీడీవో సుధాకర్ తెలిపారు. అనిశెట్టిదుప్పలపల్లి, జంగారెడ్డిగూడెం, కేశవారిగూడెం, మామిడాల, రామలింగాలగూడెం, వెంకటాద్రి పాలెం, ఎర్రగడ్డలగూడెం (జనరల్), ఆరేగూడెం, జొన్నగడ్డలగూడెం, కంకనాళపల్లి, రాజుపేట, తానేదార్‌పల్లి, ఎల్లమ్మగూడెం (జనరల్ మహిళ), అంతయ్యగూడెం, రాయినిగూడెం, సర్వారం, సోమవారిగూడెం (బీసీ జనరల్), మర్రిగూడెం, తిప్పర్తి, యాపలగూడెం (బీసీ మహిళ), గోదొరిగూడెం, ఇండ్లూరు, సిలార్‌మియాగూడెం (ఎస్సీ జనరల్), గడ్డికొండారం, పజ్జూరు, (ఎస్సీ మహిళ) స్థానాలు ఖరారయ్యాయి.

కనగల్ మండలంలో...

కనగల్ మండలంలోని దోరేపల్లి, బొయినపల్లి, తిమ్మన్నగూడెం, (ఎస్సీ మహిళ), శాబ్దులాపురం, అమ్మగూడెం, దర్వేశిపురం (ఎస్సీ జనరల్), చర్లగౌరారం, ఇస్లాంనగర్, పగిడిమర్రి, తేలకంటిగూడెం, (బీసీ మహిళ), కురంపల్లి, చెట్లచెన్నారం, లచ్చుగూడెం, ఎస్‌లింగోటం (బీసీ జనరల్), పర్వతగిరి(ఎస్టీ జనరల్), బాబాసాహెబ్‌గూడెం, బుడమర్లపల్లి, జియడవల్లి, ఇరుగంటిపల్లి, కనగల్, లింగాలగూడెం, ఎం.గౌరారం, ఏమిరెడ్డిగూడెం(జనరల్), బచ్చన్నగూడెం, చిన్నమాదారం, జంగమాయిగూడెం, మారుతినేనిగూడెం, పొనుగోడు, రామచంద్రపురం, రెగట్టె, తుర్కపల్లి (జనరల్ మహిళ).

మునుగోడు మండలంలో..

కిష్టాపురం, చొల్లేడు, గంగోరిగూడెం, గూడాపూర్, ఇప్పర్తి, కోతులారం, సోలిపురం (జనరల్), గుండ్లోరిగూడెం, జక్కలవారిగూడెం, కల్వలపల్లి, పులిపల్పుల, రావిగూడెం, సింగారం, ఎల్లగూడెం (జనరల్ మహిళ), బీరెల్లిగూడెం, చల్మెడ, దుబ్బకాల్వ, కాశవారిగూడెం (బీసీ జనరల్), మునుగోడు, పలివెల, రత్తిపల్లి, ఊకొండి (బీసీ మహిళ), చీకటిమామిడి, కచలాపురం, కొరటికల్ (ఎస్సీ జనరల్), కొంపల్లి, కల్వకుంట్ల, జమస్తాన్‌పల్లి (ఎస్సీ మహిళ).

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ మండలంలో 18 గ్రామపంచాయతీలకు సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అజ్జలాపురం (జనరల్), దామెరభీమనపల్లి (ఎస్సీ మహిళ), ఖుదాభక్ష్‌పల్లి, తిరుగండ్లపల్లి, వట్టిపల్లి (బీసీ మహిళ), కమ్మగూడ (ఎస్టీ మహిళ), కొండూరు (ఎస్టీ జనరల్), కొట్టాల, యరగండ్లపల్లి, మేటిచందాపురం, రాజాపేటతండా (జనరల్), లెంకలపల్లి, మర్రిగూడ, సరంపేట, వెంకేపల్లి (జనరల్ మహిళ), రాంరెడ్డిపల్లి, తమ్మడపల్లి, (ఎస్సీ జనరల్), శివన్నగూడ (బీసీ జనరల్) స్థానాలు ఖరారయ్యాయి.



చండూరులో లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ ప్రకటిస్తున్న అధికారులు

నాంపల్లి మండలంలో...

నాంపల్లి మండలంలోని బండతిమ్మాపురం, నరసింహులగూడెం, బ రఖ్య తండా (జనరల్ మహిళ), చల్లవానికుంట, నామనాయక్ తండా (ఎస్టీ జనరల్), చిట్టెంపహాడ్, దామెర, తిరుమలగిరి (ఎస్సీ మహిళ), దే వతపల్లి, గానుగుపల్లి, పసునూర్, సుంకిశాల (ఎస్సీ జనరల్), గట్లమల్లెపల్లి (జనరల్), జానుతండా (ఎస్టీ జనరల్), కేతవల్లి, నేరెళ్లపల్లి, ఫకీర్‌పురం, మేల్లవాయి, తుంగపహాడ్ (జనరల్), మహ్మదాపురం, మల్లపురాజుపల్లి, వడ్డేపల్లి (బీసీ మహిళ), ముష్టిపల్లి, ఎస్టబ్యా లింగోటం, తుమ్మలపల్లి, టినిగౌరారం (జనరల్ మహిళ), నాంపల్లి, రేవల్లి, పెద్దాపురం (బీసీ జనరల్), రాజ్యానాయక్ తండా, రాందాస్ తండా (ఎస్టీ మహిళ) గా రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

చండూరు మండలంలో..

చండూరు మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. బంగారిగడ్డ, తాస్కానిగూడెం (బీసీ మహి ళ), బొడంగిపర్తి, (ఎస్సీ మహిళ), దామలపల్లి, చొప్పరివారిగూడెం, పు ల్లెల (బీసీ జనరల్), దోనిపాముల, గొల్లగూడెం, గుండ్రపల్లి, ఇడికూడ, తిమ్మారెడ్డిగూడెం (జనరల్ మహిళ), జోగిగూడెం, కస్తా, కొండాపురం, తుమ్మలపలి, ఉడుతలపల్లి (జనరల్), అద్దేపల్లి (ఎస్సీ జనరల్), రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

గట్టుప్పల్ మండలంలో...

గట్టుప్పల్ మండల పరిధిలోని 7 గ్రామ పంచాయతీలకు సర్పంచు సభ్యులకు సంబంధించి రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. అంతంపేట, వెల్మకన్నె (జనరల్ మహిళ), గట్టుప్పల్, తేరటపల్లి (జనరల్), క మ్మగూడెం (బీసీ మహిళ), నామాపురం (ఎస్సీ జనరల్), కేరిగూడెం (బీసీ జనరల్) స్థానాలను కేటాయించారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ మండలంలోని 17 గ్రామపంచాయతీలకు సర్పంచుల రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు. చందంపల్లి, మంగళపల్లి (ఎస్సీ మ హిళ), నెల్లిబండ, మండలాపురం (ఎస్సీ జనరల్), గొల్లగూడెం, నోముల, చందుపట్ల, ముర్రూర్, మోదినిగూడెం (జనరల్ మహిళ), తాటికల్, కడపర్తి, ఓగోడు, నడిగూడెం, వల్లాభాపురం (జనరల్), నర్సింహాపురం (బీసీ మహిళ), గోరెంకటపల్లి, పాలెం(బీసీ జనరల్) రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

నార్కట్‌పల్లి మండలంలో...

నార్కట్‌పల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. శాపల్లి, బెండల్‌పహాడ్, తొండ్లాయి (ఎస్సీ మహిళ) అమ్మనబోలు, బీ.వెల్లెంల, జువ్విగూడెం, చెర్వుగట్టు (ఎస్సీ జనరల్), గోపలాయపల్లి, పల్లెపహాడ్, చిన్నతుమ్మలగూడెం (బీసీ మహిళ), నార్కట్‌పల్లి, కొండపాకగూడెం, నెమ్మాని, ఎల్లారెడ్డిగూడెం (బీసీ జనరల్) నక్కలపల్లి, మాండ్ర, దాసరిగూడెం, శేరుబావిగూడెం, అవురవాణి, చిప్పలపల్లి, బాజకుంట, తిర్మలగిరి (అన్‌రిజర్వుడ్), ఏపీలింగోటం, చౌడంపల్లి, ఎనుగులదొరి, అక్కెనపల్లి, పోతినేనిపల్లి, చిన్ననారాయణపురం (జనరల్ మహిళ) కు కేటాయించారు.

కేతేపల్లి మండలంలో..

కేతేపల్లి మండలంలోని కేతేపల్లి, కొర్లపహాడ్ కొండకిందిగూడెం, బండపాలెం (జనరల్), చీకటిగూడెం, చెక్కుపల్లి, ఇప్పలగూడెం, కొప్పోలు (జనరల్ మహిళ), కాసనగోరు, ఉప్పలపహాడ్ (బీసీ జనరల్), భీమారం, గు డివాడ (బీసీమహిళ), ఇరుపాముల, తుంగతుర్తి (ఎస్సీ జనరల్), బొప్పా రం, కొత్తపేట (ఎస్సీ మహిళ)గా రిజర్వేషన్లు కేటాయించారు.

కట్టంగూరు మండలంలో....

కట్టంగూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. కట్టంగూరు, ముత్యాలమ్మగూడెం, పామనగుండ్ల, బాస్కర్లాబాయి, ఇర్మాయిల్పల్లి (జనరల్ మహిళ), బొల్లేపల్లి, దుగినవెల్లి, గార్లవాయిగూడెం, నల్లగుంటబోలు, నారేగూడెం, పందెనపల్లి (జనరల్), క ల్మెర, కపదుమరి (ఎస్సీ మహిళ), చెర్వుఅన్నారం, మునుకుంట్ల, రామచంద్రపురం (ఎస్సీ జనరల్), ఈదులూరు, మల్లారం, పిట్టంపల్లి (బీసీ మహిళ), అంబటిపాముల ఎరసానిగూడెం, పరడ (బీసీ జనరల్) గ్రా మాలు రిజర్వేషన్ చేశారు.

శాలిగౌరారం మండలంలో..

శాలిగౌరారం మండలంలో సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి వెల్లడించారు. అడ్లూరు, వంగమర్తి, పెర్కకొండారం, రా మగిరి, తిరుమలరాయునిగూడెం (జనరల్ మహిళ), ఆకారం, చిత్తలూ రు, శాలిగౌరారం (బీసీ జనరల్), అంబారిపేట, బైరవునిబండ (ఎస్సీ జనరల్), బండమీదిగూడెం, జాలోనిగూడెం, ఎస్ కొత్తపల్లి, శాలిలింగోటం జనరల్, తక్కెళ్లపహాడ్, తుడిమిడి, ఉప్పలంచ (జనరల్), గురజాల, ఇటుకుబపహాడ్, మాదారంకలాన్, మనిమద్దె (ఎస్సీ మహిళ), ఊట్కూరు, వల్లాల, రామాంజాపురం (బీసీ మహిళ)కు రిజర్వేషన్ కేటాయించారు.

గ్రామాలకే పరిమితమైన చీరల పంపిణీ

నల్లగొండరూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ చీరల పంపిణీ గ్రామాలకే పరిమితమైందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. రానున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేవలం గ్రామాలలోనే చీరల పంపిణీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలను డబ్బుతో కొనుగోలు చేయడం లాంటి పనులు సరైన విధానం కాదని అన్నారు. అలా చేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఆలయ నిర్మాణానికి కృషి చేస్తా

చిట్యాల రూరల్, నవంబరు 24, (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సాయం అందిస్తానని రాష్ట్ర డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేంబాయిలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, నాయకులు పల్లపు బుద్ధుడు, లింగయ్య, జనార్ధన్, జనపాల శ్రీను, పాకాల దినేశ్‌లతో పాటు అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

చిట్యాల రూరల్: ప్రభుత్వం కుమ్మర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు తాడూరు చంద్రం కోరారు. చిట్యాల మండలంలోని వనిపాకలలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం కుమ్మర సంఘం వనిపాకల గ్రామశాఖను ఎన్నుకున్నారు.

రిజర్వేషన్లలో చిత్ర విచిత్రాలు

(5వ పేజీ తరువాయి)

జిల్లా కోటాకు సర్దుబాటయ్యేలా ఏ మండలంలో ఏ రిజర్వ్‌డ్ కేటగిరీ జనాభా ఎక్కువుంటే, ఆ కేటగిరీకి ఎక్కువ సీట్లు కేటాయించి, ఆ సంఖ్యను ఆయా మండలాలకు నిర్దేశించి, సీలింగ్ సంఖ్యకు అనుగుణంగానే ఆయా మండలాల్లో సీట్లను రిజర్వ్ చేశారు. అందువల్లే కొన్ని మండలాలో 10శాతానికి మించి బీసీ, ఎస్సీల జనాభా ఉన్నా రిజర్వేషన్లలో ఒక్క సర్పంచ్ స్థానమూ దక్కలేదని ఆయా సంఘాల నాయకులు వాపోతున్నారు. ఇది సరైన విధానం కాదని, మండలం యూనిట్‌గా పరిగణించినప్పుడు సీట్ల సంఖ్యను కూడా మండల స్థాయిల్లోనే ఖరారు చేయాలే తప్ప, సీట్ల సంఖ్యను జిల్లా స్థాయిలో నిర్ణయించడం ఏమేరకు సమంజసమనే వాదన వినిపిస్తోంది.

10 శాతం జనాభా దాటిన చోట ఒక్క సర్పంచ్ స్థానం దక్కని వైనం

సాంకేతికంగా, న్యాయపరంగా ఇబ్బందులు లేకుండా రాష్ట్ర స్థాయికి వచ్చేసరికి 50శాతానికి లోబడి రిజర్వేషన్లు ఉండేలా ఖరారు చేశారని, కానీ క్షేత్రస్థాయిలో సర్పంచ్ రిజర్వేషన్ల కేటాయింపుల్లో అధికారులు విచక్షణతో వ్యవహరించలేదని విమర్శలు వస్తున్నాయి. అందుకే మండల స్థాయిల్లో పరిశీలించినప్పుడు సమతుల్యత లోపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దామరచర్ల మండలంలో 35 పంచాయతీలకు బీసీలకు ఒక్కటంటే ఒక్క సర్పంచ్ స్థానం కేటాయించలేదు. 2019 రిజర్వేషన్లలో ఈ మండలంలో బీసీలకు రెండు సర్పంచ్ స్థానాలు కేటాయించారు. మండలంలో జనాభాపరంగా పరిశీలిస్తే, ఎస్టీ తర్వాత బీసీల జనాభానే అత్యధికంగా ఉంది. అలాంటి చోట బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానమూ ఇవ్వకపోవడమేంటని, రాజకీయ ప్రేరేపితంతోనే ఇలా చేసి ఉంటారని బీసీ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అడవిదేవులపల్లి మండలంలో 13 పంచాయతీల్లో ఒక్కటీ బీసీలకు దక్కలేదు. 2019లోనూ ఈ మండలంలో బీసీలకు ఒక్క స్థానమూ కేటాయించలేదు. నేరేడుగొమ్ము మండలంలో 21 పంచాయతీల్లో 2019లో ఒక్క స్థానం కేటాయించగా, ప్రస్తుతం ఒక్క సర్పంచ్ స్థానమూ బీసీలకు కేటాయించలేదు. అడవిదేవులపల్లి మండలంలో 2019లో ఒక్క సర్పంచ్ స్థానం ఎస్సీలకు కేటాయించగా, ఈ దఫా ఒక్క సీటూ కేటాయించలేదు. మండలాలకు రిజర్వేషన్ల సంఖ్యను కేటాయించే సందర్భంలోనే 10శాతం జనాభా దాటిన ప్రతీ రిజర్వ్‌వర్గానికి కనీసం ఒక్క స్థానమైనా ఉండాలనే స్పృహతో కేటాయింపులు చేస్తే ప్రస్తుత విమర్శలకు, సందేహాలకు ఆస్కారం ఉండేది కాదని, అధికారుల్లో అది కొరవడడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

12 మండలాల్లో ఎస్టీలకు సర్పంచ్ స్థానాలు జీరో

జిల్లాలో తాజాగా కేటాయించిన రిజర్వేషన్లలో 33 మండలాలకు 12 మండలాల్లో ఎస్టీ వర్గానికి ఒక్క సర్పంచ్ స్థానం కూడా రిజర్వ్‌కాలేదు. ఈ మండలాల్లో ఎస్టీల జనాభా అతి స్వల్పంగా ఉండడం, మండలంలో జనాభా ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకొని సీట్ల సంఖ్యను ఖరారు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. నల్లగొండ, తిప్పర్తి, కేతేపల్లి, నార్కట్‌పల్లి, చిట్యాల, నకిరేకల్, శాలిగౌరారం, కట్టంగూరు, వేములపల్లి, మునుగోడు, గట్టుప్పల్, చండూరు మండలాల్లో ఎస్టీ వర్గాలకు ఒక్క సర్పంచ్ స్థానం కూడా దక్కలేదు. దీంతో మైదాన ప్రాంతాల్లో స్వల్ప సంఖ్యలో ఉండే ఆదివాసీ, లంబాడీయేతర ఎస్టీ కులాలకు సర్పంచ్ పదవి తీరని కలగా మిగిలిపోతుందనే అభిప్రాయం ఆయా వర్గాల్లో వెల్లడవుతోంది. అయితే జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ డివిజన్లలో ఓపెన్ కేటగిరీలో కేటాయించిన పలు గ్రామపంచాయతీల్లోనూ ఎస్టీల జనాభా అధికంగా ఉండడంతో ఆయా వర్గాల అభ్యర్థులే సర్పంచ్ స్థానాలు గెలుచుకునే అవకాశాలున్నాయని, దీంతో ఎస్టీలకు కేటాయించిన సంఖ్య కంటే అధికంగానే సర్పంచ్ పదవులు దక్కుతాయనే అభిప్రాయాలు ఆయా ప్రాంతాల్లో ఉంది.

ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించవద్దు



ఆస్పత్రి తనిఖీ చేస్తున్న డీసీహెచ్‌వో డాక్టర్ మాతృనాయక్

మర్రిగూడ, న వంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్ర భుత్వ ఆ స్పత్రిల్లోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతాయని, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించవద్దని డీసీహెచ్‌వో డాక్టర్ మాతృనాయక్ అన్నారు. మర్రిగూడ సామాజిక 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రా మీణ ప్రాంతంలోని ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులలను ఆశ్రయించకుండా వారికి మెరుగైన వైద్య సేవలందించడం కోసం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం సామాజిక 30 పడకల ప్రభుత్వాస్పత్రి ద్వారా చికిత్స అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కుక్కకాటు ఇంజక్షన్లు కూడా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని, బాధితులు ఇంజక్షన్ తీసుకోవాలని ఆయన సూచించారు. ఆస్పత్రిలో మందుల కొరత కూడా లేదని వెల్లడించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెంటెంట్ డాక్టర్ శంకర్‌నాయక్, డాక్టర్ శాలిని ఉన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలో రూ.లక్షల కోట్ల అప్పు



కేతేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): పదేళ్ల పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పులు చేసిన బీఆర్ఎస్ నేడు తప్పుడు మాటలతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రం కేతేపల్లిలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందించి మాట్లాడారు. అప్పులకుప్పను నెత్తికెత్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ వస్తోందన్నారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కదాన్నీ ప్రభుత్వం విస్మరించదన్నారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టేయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల విష ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతోందన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, డీపీఎం మోహన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం వి.మల్లేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాధ, మాజీ జడ్పీటీసీ, ఎంపీపీలు కోట మల్లికార్జునరావు, పి.శేఖర్, కాంగ్రెస్ నాయకులు కె.శ్రీనివాసయాదవ్, గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్ మట్టి సాల్మన్, ప్రవీణ్‌రెడ్డి, జె.వెంకటనర్సయ్యయాదవ్, జె.ముత్తమ్మ, బి.నరేందర్‌యాదవ్, మోహన్, జాన్‌రెడ్డి, కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నకిరేకల్: రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రభుత్వం నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో సోమవారం మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల రూరల్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తిలో సోమవారం పొదుపు సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, ఎదుల లక్ష్మి, ఏర్పుల శ్రీలత, నీలకంఠ లింగస్వామి, ఏర్పుల నర్సింహ, తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి నిధులు పెంచాలి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ సత్యం

మునుగోడు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పేదలకు వరమైన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంకు నిధుల కోటాను మరింతగా పెంచాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లాలోని చింతపల్లి, కట్టంగూరు, మునుగోడు మండలాల పరిధిలోని ఎనిమిది మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పేదల విద్య, వైద్యం కోసం పేద్దపీట వేయాలన్నారు. ఈపథకాలే గ్రామీణ నిరుపేద వర్గాలకు ఎంతగానో భరోసా నిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట టీపీఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గం, సమితి సభ్యులు గురిజ రామచంద్రం, బొల్గూరి నర్సింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, బొమ్మరబోయిన లాలు, సురిగి చలపతి, పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, మందుల పాండు, కైలాసంగౌడ్, దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, బోయపల్లి నర్సింహ, శంకర్, కట్కూరి లింగస్వామి ఉన్నారు.

చండూరు రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన ఎర్రజెల్ల ధనలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకుంది. కాగా తనకు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లబ్ధిదారులకు మునుగోడులో అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సీపీఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు గంట రమేష్, ఇరిగి సంజీవ, ఏఐవైఎఫ్ నాయకులు గడ్డం నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచడం అభినందనీయం

మర్రిగూడ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలను మర్రిగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జటావత్ రూప్‌సింగ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో పలు రికార్డులను, వివిధ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36మంది ఉన్న పాఠశాల విద్యార్థుల సంఖ్యను 83కు పైగా పెంచడం అభినందనీయమని, ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్, ఉపాధ్యాయులు మంజులత, శ్రీనివాస్, మీన, వెంకట్ కుమార్‌ల కృషి ఎనలేనిదని అభినందించారు. తర్వాత ఉపాధ్యాయులతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. వారి వెంట సీఆర్‌పీ కృష్ణ ఉన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

శాలిగౌరారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని శాలిగౌరారం ఎస్ఐ సైదులు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యుడు వీపూరి పరాంకుశం ఆధ్వర్యంలో ఇనుగంటి గోపాలకృష్ణ శర్మ అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు, కుమార్తె, అల్లుడు 80 మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు.

దేవాదాయశాఖ భూముల్లో నిర్మాణాలు చేపట్టొద్దు

చిట్యాలరూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల్లో ఎవరైనా ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని డిప్యూటీ సర్వేయర్ పవన్‌కుమార్, మండల సర్వేయర్ రజనీకాంత్, దేవాదాయశాఖ అధికారి సుమతి హెచ్చరించారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో గుట్టపై గల తిరుమలనాథస్వామి ఆలయానికి సంబంధించిన 201 సర్వే నంబరులో 102 ఎకరాల భూమి ఉండగా ఆ భూములకు సోమవారం నాలుగు వైపులా హద్దులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు తవ్వకాలు, నిర్మాణాలు చేపట్టరాదని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం భూములు చుట్టూ హద్దులు నిర్ణయించామని త్వరలో కంచెను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ సురేష్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, జీపీవో రాణి, చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి నర్సింహ, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, పున్న విష్ణు, మాచర్ల యాదగిరి, ఏర్పుల సత్తయ్య, పొట్లపల్లి వేణు, మోర రాములు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాల పంపిణీలో జిల్లా ఫస్ట్

(5వ పేజీ తరువాయి)

అధికారులు పేర్కొంటున్నారు.

మహిళా సంఘాలకు పెరిగిన ప్రాధాన్యం

జిల్లాలో మహిళా సంఘాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో అదే స్థాయిలో వారి జీవనప్రమాణాలూ పెరిగాయని అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా బ్యాంకు లింకేజీ రుణాల్లోనూ జిల్లాలో మహిళా సంఘాలకు ప్రాధాన్యమైన స్థానం దక్కింది. 2024-25 సంవత్సరంలో రూ.1173.86 కోట్ల విలువైన బ్యాంకు రుణాలు మహిళలకు దక్కగా, ఈ ఏడాది ఇప్పటివరకు రూ.800కోట్ల రుణాలు దక్కాయి. ఇది కాస్తా రూ.1500కోట్లకు చేరుతుందని అధికారులు చెబుతున్నారు. స్త్రీనిధి పథకం కింద రూ.74.84కోట్ల రుణాలిచ్చారు. ఈ రుణాలతో మహిళలు చిరువ్యాపారాలు, టైలరింగ్ వంటి స్వయం ఉపాధి పథకాలు నిర్వహిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నీలగిరి మహిళా సమాఖ్యకు రూ.5కోట్ల విలువైన పెట్రోల్ బంక్‌ను కూడా అప్పగించేందుకు రంగం సిద్ధమైంది. కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ కూడా మ హిళలకు అప్పగించారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గు రుకుల పాఠశాలల విద్యార్థులకు అందజేసే యూనిఫాం కుట్టుపనిని (స్టిచ్చింగ్ కాంట్రాక్ట్) కూడా మహిళలకే కేటాయించారు. దీంతో 418 సంఘాలకు రూ.1.12 కోట్ల ఆర్థిక ప్రయోజనం దక్కింది. అయిటిపాముల గ్రామంలో 50మంది మహిళలకు సోలార్ విద్యుత్ తయారీకి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో తో డ్పాటు అందించారు. అందుకు ఈ గ్రామంలో మహిళలకు ప్రతినెలా రూ.2.50లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. చండూరు మండలం సిర్దేపల్లిలో, తిరుమలగిరి సాగర్ మండలం అల్వాలలోనూ సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నా రు. అదేవిధంగా 4,613 సంఘాలకు పాడిపశువుల పెంపకం కోసం రుణాలు ఇ చ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనుల నిర్వహణ బాధ్యతలను సైతం జిల్లాలో మహిళా సంఘాలకు అప్పగించారు. ఇలా జిల్లాలో మహిళా సంఘాలకు ప్రాధా న్యం పెరగడంతో అధిక రుణాలు మంజూరవుతున్నాయి.

జడ్పీ పరిధిలో ఇవేం సర్దుబాట్లు!

(5వ పేజీ తరువాయి)

అధికారులు కసరత్తు చేశారు. అటెండర్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు అప్‌గ్రేడ్ చేసి నియామకాలు చేశారు. 59 పోస్టులను భర్తీ చేయడం కోసం అప్‌గ్రేడ్ చేసిన అనంతరం డీఈవో కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. వారికి సంబంధించిన జీతభత్యాలు మంజూరయ్యేందుకు ప్రభుత్వానికి నియామకాల సమాచారం కచ్చితంగా ఇవ్వాల్సి ఉంటుంది. జూనియర్ అసిస్టెంట్‌గా పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తే పేస్కేలు మారడంతోపాటు రెగ్యులర్‌గా వేతనాలు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఈ 59 పోస్టుల నియామకాల సమయంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు పోస్టింగ్‌లు కేటాయించడంలో జడ్పీ అధికారులు తత్తరపాటుకు గురయ్యారు. వివిధ సంఘాల నేతలతో పాటు రాజకీయ నేతల ఒత్తిళ్లు, పైరవీల ఆధారంగా పలు పాఠశాలల్లో ఒకరు ఉండాల్సిన చోట ఇద్దరిని, ముగ్గురిని సైతం కేటాయించారు. కారుణ్య నియామకాల సందర్భంగా వారికి శిక్షణ ఇచ్చి పోస్టింగ్‌లు ఇవాల్సి ఉంటుంది. అవసరం లేని చోట ఎక్కువ మంది సిబ్బంది ఉండటంతో వారికి పనిలేకపోవడం, పని ఉన్నచోట సిబ్బంది నియమించకపోవడం గమనార్హం. కొంతమంది ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలకు సిబ్బందిని కేటాయించాలని జడ్పీ అధికారులను కోరుతూ లేఖలు ఇచ్చినా, వాటిని బుట్టదాఖలు చేశారు.

రేషనలైజేషన్ చేయాలని సూచనలు ఉన్నా

ప్రభుత్వ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని రేషనలైజేషన్ చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించడంతో పాటు పలు సూచనలు చేసింది. అయితే ఆ ఆదేశాలు జిల్లా పరిషత్ పరిధిలో అమలు కాని పరిస్థితి ఉంది. ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులపై భారం తగ్గించడం కోసం సిబ్బందిని రేషనలైజేషన్ చేయాలి. చాలా మంది ప్రధానోపాధ్యాయులు ప్రతిపాదనలు పంపినా అవి బుట్టదాఖలయ్యాయి. రేషనలైజేషన్ కోసం ఉన్నతాధికారులకు రాష్ట్ర స్థాయిలోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం నుంచి లేఖలు కూడా వచ్చినట్లు తెలిసింది. నాన్ టీచింగ్ సిబ్బందిని కారుణ్య నియామకాల కింద భర్తీ చేసినప్పుడు ఆయా పాఠశాలల్లో పరిస్థితులు తెలుసుకొని విద్యార్థులు, టీచర్ల సంఖ్యకు అనుగుణంగా పోస్టింగులు ఇవాల్సి ఉన్నప్పటికీ, ఇష్టానుసారంగా నియమించారు. దీంతో పాఠశాలల వ్యవస్థ బలహీనంగా మారే పరిస్థితి కన్పిస్తోంది. మొత్తంగా జడ్పీ పరిధిలో బోధనేతర సిబ్బంది నియామకం అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గాలయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

గట్టుప్పల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మిక సంఘం మాజీ డివిజన్ నాయకుడు, సీపీఎం సీనియర్ నాయకుడు ఖమ్మం గాలయ్య ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. గాలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం గట్టుప్పల మండలకేంద్రంలో ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్నాటి మల్లేశం మాట్లాడుతూ గాలయ్య పేద ప్రజల పక్షాన వ్యవసాయ కార్మిక హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములమ్మ, రబ్బాని, విశ్వనాథ చారి, రైతు సంఘం నాయకులు మునుగు బుచ్చిరెడ్డి, కర్నాటి యాదయ్య, చెన్నయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో..

'ఆంధ్రజ్యోతి'కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! పత్రిక పంపిణీలో ఏమైనా అసౌకర్యం ఎదురైందా! మాకు సమాచారమివ్వండి.. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు. ACM - 9985411394

Nalgonda ACO - 9985410334, Nalgonda-1 ACO-9985 411407, Chandur SR - 9849337588, Chityala SR - 9010198664, Nakrekal SR - 9963624250, ,Kattangoor SR - 9963624250

చెక్కు చెదరని కట్టడాలు
» సజీవంగా నిజాం నాటి ఆనవాళ్లు
» చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన 'డిండి' 7


చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

రిజర్వేషన్లలో.. చిత్ర విచిత్రాలు



గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల ఖరారు ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తిని మిగిల్చింది. మండలం యూనిట్‌గా సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించామని అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో రిజర్వేషన్ల కేటాయింపులో పారదర్శకత కొరవడినట్టు కన్పిస్తోంది. జిల్లా లో 2019తో పోల్చితే బీసీలకు సుమారు 4శాతం రిజర్వేషన్లు తగ్గగా, ఎస్సీలకు సుమారు 2శాతం పెరిగింది. ఎస్టీ రిజర్వేషన్లలో కుడి ఎడమగా అదే శాతం వర్తించింది. సీట్లపరంగా పరిశీలిస్తే ఓపెన్ కేటగిరీ, ఎస్సీ కేటగిరీలో సర్పంచ్ స్థానాలు పెరిగితే, బీసీలకు తగ్గాయి.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

» 2019తో పోల్చితే బీసీలకు 4శాతం తగ్గుదల » పెరిగిన ఓపెన్ కేటగిరీ, ఎస్సీ, ఎస్టీల సీట్లు

» అత్యధిక జనాభా ఉన్న వర్గాలకు అధిక కేటాయింపుతో కొన్ని వర్గాలకు సీట్ల గల్లంతు

జిల్లాలో 2019 రిజర్వేషన్ల కేటాయింపు విధానాన్నే రొటేషన్ పద్ధతిలో ఇప్పుడూ అమలు చేశారు. బీసీ డెడికేషన్ కమిషన్ సిఫార్సుల మేరకు బీసీల కోటాకు 2024 సామాజిక, ఆర్థిక సర్వేను, ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జారీచేసిన జీవోనెం.46లో పేర్కొన్న ప్రకారం కేటాయింపులు చేసినా, క్షేత్రస్థాయిలో సమతుల్యత పాటించడంలో అధికారులు పట్టింపులేకుండా వ్యవహరించినట్టు తెలుస్తోంది. దీంతో కొందరికి అవకాశాలు లేకుండా పోయిన పరిస్థితి నెలకొందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. సాంకేతికంగా, రాష్ట్రస్థాయికి వెళ్లేటప్పటికి రిజర్వేషన్ల శాతాలు 2019 ప్రకారం సరిపోలినా, జిల్లా స్థాయిలో, అదేవిధంగా మండల స్థాయిల్లో 10శాతానికి మించి జనాభా ఉన్న ఎస్సీలకు, బీసీలకు ఆయా మండలాల్లో ఒక్క సర్పంచ్ స్థానం రిజర్వ్‌కాకపోవడంపై ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

2019కంటే 4శాతం తగ్గిన బీసీ రిజర్వేషన్లు

జిల్లాలో 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాన్ షెడ్యూల్డ్ గ్రామపంచాయతీలు 740 ఉండగా, అందులో బీసీలకు 165 సర్పంచ్ పదవులు (22.29శాతం) కేటాయించారు. ప్రస్తుతం విడుదల చేసిన గెజిట్ ప్రకారం జిల్లాలో 755 నాన్‌షెడ్యూల్డ్ గ్రామపంచాయతీల్లో బీసీలకు 139 సర్పంచ్ స్థానాలు (18.41శాతం) కేటాయించారు. 2019తో పోల్చితే ప్రస్తుతం 4శాతం సీట్లలో బీసీలకు కోతపడింది. సంఖ్యాపరంగా పరిశీలిస్తే 26 సర్పంచ్ స్థానాలు తగ్గాయి. ఓపెన్ కేటగిరీ సర్పంచ్ స్థానాలు 2019లో 370 (50శాతం) ఉంటే, ఈ దఫా ఒక శాతం పెరిగి 385 స్థానాలయ్యాయి. ఎస్సీల రిజర్వేషన్లలో 2019లో 18.37శాతంతో 136 స్థానాలుంటే, ఈ దఫా 2శాతం పెరిగింది. ప్రస్తుతం 20.26శాతంతో 153 స్థానాలు దక్కాయి. గతం కంటే 17 స్థానాలు ఎస్సీలకు పెరిగాయి. ఎస్టీల సర్పంచ్ స్థానాలు 2019లో 9.32శాతంతో 69 కేటాయించగా, ప్రస్తుతం 1శాతం పెరిగింది. ప్రస్తుతం 10.33 శాతంతో 78 సర్పంచ్ స్థానాలు దక్కాయి.

మండలం యూనిట్ అయినా

నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీలకు మండలం యూనిట్‌గా, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లను కేటాయించారు. 2019లో ఇచ్చిన విధానంలోనే 50శాతానికి లోబడి రిజర్వ్ సీట్లుండేలా కేటాయింపులు చేశారు. 2019 రిజర్వేషన్లకు రొటేషన్ అమలు చేశారు. 2019లో రిజర్వ్ అయిన సీట్లను తొలుత ఓపెన్ కేటగిరీకి మార్చి, మిగిలిన 50శాతం సీట్లలో తొలుత ఎస్టీ, ఆ తర్వాత ఎస్సీ రిజర్వేషన్ల సీట్లను కేటాయించారు. మిగిలిన చోట్ల సీట్లుంటే బీసీలకు ఇస్తూ వచ్చారు. మండలం యూనిట్‌గా రిజర్వేషన్లు అయినప్పటికీ, జిల్లా స్థాయిలో శాతం దాదాపు సరిపోయేలా ఆయా మండలాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్యను జిల్లా స్థాయిలో ఖరారు చేశారు...

- మిగతా 8వ పేజీలో...

వడ్డీలేని రుణాల పంపిణీలో జిల్లా ఫస్ట్

నేడు అన్ని నియోజకవర్గాల్లో రూ.66.78కోట్ల రుణాలు పంపిణీ

జిల్లాలో మహిళల స్వయం ఉపాధికి ఊతమిస్తున్న ప్రభుత్వం


నల్లగొండలో మహిళా సంఘాలకు రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి (ఫైల్)

మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీలో జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.304కోట్ల విలువైన వడ్డీలేని రుణాలు ఇస్తుండగా, ఒక్క నల్లగొండ జిల్లాలో రూ.26.38కోట్ల రుణాలు పంపిణీచేయనున్నారు. జిల్లా మహిళా సంఘాల ఉత్తమ పనితీరుకు ఇది నిదర్శనమని అధికారులు పేర్కొంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

జిల్లాలో 2023 డిసెంబరు నుంచి ఇప్పటివరకు 22,997 సంఘాలకు రూ.66.78కోట్ల విలువైన వడ్డీలేని రుణాలను అందించామని డీఆర్‌డీఏ అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ జిల్లాలో అత్యధికంగా 4,24,400 మంది మహిళలకు చీరలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మహిళల స్వయం ఉపాధికి, జీవనోపాధుల కల్పనకూ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దీన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవడం వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని

- మిగతా 8వ పేజీలో...

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌డే

ఎస్పీ శరత్‌చంద్ర పవార్


గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకే పోలీస్ గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్టు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 33 మంది నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల వినతులపై స్పందించి వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజల ఫిర్యాదులు తీసుకునేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తోందని, ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

రోడ్ల నిర్మాణానికి రూ.500కోట్లు

ఎమ్మెల్యే బాలునాయక్


దేవరకొండలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.500కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. సోమవారం దేవరకొండలో విలేకరులతో మాట్లాడుతూ, నియోజకవర్గంలో రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించేందుకు రూ.3కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. నియోజకవర్గంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సమభావన మహిళలకు ఇందిరమ్మ మహిళాశక్తి చీరలు, రుణాలు మంజూరు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో 5,763 సమభావన సంఘాలకు, 61,204 మంది సభ్యులకు ఇందిరమ్మ మహిళాశక్తి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండలో ప్రభుత్వ ఆస్పత్రిని 200 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీలో రూ.30కోట్లతో కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేస్తున్నట్టు తెలిపారు. విద్య, వైద్యం, రవాణా, ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

స్వర్ణోత్సవాలకు 1,200 విగ్రహాలు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


గాంధీ జ్ఞానప్రతిష్ఠాన్ స్వర్ణోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): లంగర్ హౌస్ బాపు ఘాట్‌లో ప్రభుత్వం నిర్మించనున్న అతిపెద్ద గాంధీ విగ్రహానికి సంఘీభావంగా మిర్యాలగూడ నుంచి 1,200 విగ్రహాలు సేకరించనున్నట్టు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డితో కలిసి స్వర్ణోత్స పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వర్ణోత్సవాల సందర్భంగా త్వరలో పట్టణంలో 1,200 గాంధీ విగ్రహాలు, చరకాలను ప్రదర్శిస్తామన్నారు. అంతేగాక గ్రామ స్వరాజ్యం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సదస్సులు నిర్వహిస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రపంచలోనే ఎత్తయిన గాంధీ విగ్రహాన్ని నిర్మిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఒక అడుగు గాంధీ విగ్రహాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. లక్ష విగ్రహాలు సేకరించి హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో విగ్రహాల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం తిరిగి సేకరించిన చోటుకే పంపుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్‌రెడ్డి, గాంధారి ప్రభాకర్, సతీష్ నేత, శ్రీనివాస్‌గౌడ్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి, అనుముల మధుసూధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ పరిధిలో ఇవేం సర్దుబాట్లు!

మునుగోడు నియోజకవర్గంలోని ఓ మండలంలో జడ్పీహెచ్‌ఎస్‌కు జూనియర్ అసిస్టెంట్ లేదా ఆఫీస్ సబార్డినేట్‌ను కేటాయించాలని కోరుతూ ఓ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ జిల్లా పరిషత్ సీఈవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆ పాఠశాల 2002లో అప్‌గ్రేడ్ కాగా, 23 ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్‌ను గానీ, పీఈటీని గానీ, ఆఫీస్ సబార్డినేటర్ పోస్టుగానీ మంజూరు చేయలేదు. విద్యాశాఖ సూచనలు, జీవోల ప్రకారం నాన్‌టీచింగ్ స్టాఫ్ సర్దుబాటులో భాగంగా జిల్లా పరిషత్ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అయితే ఇదే నియోజకవర్గంలోని పక్క మండలంలోని మరో గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో రికార్డ్ అసిస్టెంట్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు అదనంగా ఉన్నాయి. ఆ పాఠశాలకు అధిక పోస్టులు కేటాయించిన జడ్పీ అధికారులు ఇతర పాఠశాలల్లో సర్దుబాటుకు మాత్రం సరిగా నిర్ణయాలు తీసుకోవడం లేదు. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గంలోని మరో పాఠశాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

» పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకాలు ఆగమాగం

» అవసరం ఉన్న చోట తక్కువ, అవసరం లేని చోట ఎక్కువ



నల్లగొండ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకాలు ఆగమాగంగా మారాయనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయా పాఠశాలల్లో నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను అవసరం ఉన్న చోట కేటాయించి, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న చోట తక్కువ మంది సిబ్బందిని సర్దుబాటు చేయాలి. అయితే అందుకు విరుద్ధంగా జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సిబ్బందిని సర్దుబాటు చేయడంతో పాఠశాలల నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది అంటే ప్రధానంగా జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్ ఉంటారు. ఆయా పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన చేస్తుండగా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనేతర సిబ్బందిని సర్దుబాటు చేయాలి. కానీ, జిల్లా పరిషత్ అధికారులు తోచిన విధంగా ఆయా పాఠశాలలకు పోస్టింగ్‌లు ఇచ్చేశారు. కనీసం సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి కూడా ఎలాంటి సమాచారం తీసుకోవడం లేదు. పాఠశాలల సమాచారాన్ని పరిశీలించిన తరువాతనే పోస్టింగ్‌లు ఇస్తే అక్కడ బోధనేతర సిబ్బంది పాలనాపర పనులు చక్కబెట్టడంతోపాటు ప్రధానోపాధ్యాయులకు సహాయ సహకారిగా ఉండేవారు. కానీ అందుకు విరుద్ధంగా జడ్పీ అధికారులు వ్యవహరించడంతో పాఠశాలల్లో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.

59 పోస్టుల భర్తీ సమయంలో

జిల్లా పరిషత్ పరిధిలో సుమారు 150 వరకు కారుణ్య నియామకాల పోస్టులు ఖాళీగా ఉంటూ వస్తున్నాయి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి చనిపోయిన సమయంలో వారి కుటుంబంలోని ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తారు. అయితే అత్యధికంగా ముఖ్యమైన పోస్టులన్నింటినీ గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ద్వారా భర్తీ చేస్తుండటంతో కారుణ్య నియామకాలకు పూర్తిగా అటెండర్ పోస్టులు మాత్రమే మిగులుతున్నాయి. దీంతో ఆయా సెక్షన్లలో పనిచేసిన ఉద్యోగులు మరణించిన సమయంలో ఖాళీలు భర్తీ చేసేందుకు జిల్లా పరిషత్ అధికారులు పలుమార్లు నోటిఫికేషన్ ఇచ్చినా అటెండర్ పోస్టులు కావడంతో చాలా మంది ముందుకు రావడం లేదు. ఉన్నత చదువులు చదివినవారు కారుణ్య నియామకాల భర్తీ సమయంలో అటెండర్ పోస్టుగాక జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఇస్తే విధుల్లో చేరుతామని స్పష్టం చేస్తున్నారు. దీంతో కారుణ్య నియామకాల పోస్టుల భర్తీ సమస్యగా మారింది. దీంతో జడ్పీ అధికారులు సుమారు 59 పోస్టులను జూనియర్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేశారు.

అటెండర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి

కారుణ్య నియామకాలకు సంబంధించి అటెండర్ పోస్టులను భర్తీ చేయడం కోసం జిల్లా పరిషత్..

- మిగతా 8వ పేజీలో...

నేడు మూడో విడత వడ్డీలేని రుణాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు, అధికారులు

నల్లగొండ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక మహిళ సంఘాలకు మంగళవారం మూడో విడత వడ్డీలేని రుణాలు మంజూరు చేయనున్నట్టు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో జిల్లాకు అత్యధికంగా రూ.26.34కోట్లు రుణాల కింద మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అని నియోజకవర్గాల్లో మూడో విడత వడ్డీలేని రుణాల పంపిణీ సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో చీరల పంపిణీకి 3.66లక్షల చీరలు వచ్చాయని, ఇప్పటికే 3లక్షలు పంపిణీ చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ కలెక్టరేట్): స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో 70 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు ఉండదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం 70 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 39 రెవెన్యూ శాఖకి 31 వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్మికుల బీమాపెంపుపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి


నకిరేకల్‌లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

నకిరేకల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి అరెస్ట్ చేసిన మావోయిస్టులను కోర్టులో హాజరుపర్చాలని ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకుడు పల్స యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నకిరేకల్ ప్రధాన సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, ఆదివాసులను ఎన్‌కౌంటరే చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగపర, చట్టపర నియమాలను ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఇది సరైందికాదన్నారు. ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమురయ్య, నాయకులు గొండ్యాల సైదులు, జహీరాబేగం, బొల్లికొండ లింగయ్య, చెట్టిపల్లి కాశీరామ్, బెల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం.. పుణ్యఫలం

» దీక్షస్వాములకు అన్నదాన వితరణ చేస్తున్న దాతలు
» నల్లగొండ పట్టణంలో నిత్యం 1500 మంది స్వాములకు భిక్ష 6



30న యూటీఎఫ్ జిల్లా సమావేశం

నల్లగొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండల కేంద్రంలో ఈనెల 30న టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమాళ్ల వెంకటేశం తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సమావేశానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వ విద్యబలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పీఆర్సీ సాధనకు భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్రా శేఖర్‌రెడ్డి, ఎడ్ల సైదులు, పిన్నం వీరాచారి, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదలు, మురళయ్య, నరసింహమూర్తి, దాసరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా జనార్ధన్


జనార్ధన్

నల్లగొండ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) జిల్లా నూతన అధ్యక్షుడిగా నిమ్మనగోటి జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేశ్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా తంతెనపల్లి సైదులు వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అర్రూరి జానయ్య, రాష్ట్ర కార్యదర్శులు బెజవాడ సూర్యనారాయణ, దొడ్డేని సాయిబాబు, ముప్పిడి మల్లయ్య, గడ్డం జానకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పోరు..

రిజర్వేషన్ ఖరారు

● డివిజన్‌లో 282 సర్పంచ్‌స్థానాలకు పూర్తయిన కేటాయింపులు ● జనరల్ స్థానాల్లో మహిళలకు పెద్దపీట

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిజర్వేషన్ల తుదిజాబితా ఖరారు చేశారు. డివిజన్ పరిధిలోని 282 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల ప్రక్రియను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అధ్యక్షతన నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ అర్బన్)

డివిజన్ పరిధిలోని 10 మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను వీడియో నిఘాలో రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు, రాజకీయ నేతల సమక్షంలో పూర్తిచేశారు. ఎస్టీలకు 81 (37శాతం) స్థానాలకు కేటాయించగా ఈ సామాజిక వర్గంలోని మహిళలకు 37 గ్రామపంచాయతీలు కేటాయించగా, 44 జీపీలను ఎస్టీ జనరల్ చేశారు. అదేవిధంగా ఎస్సీలకు 42(19శాతం) గ్రామపంచాయతీలు కేటాయించి అందులో మహిళలకు 19, ఎస్సీ జనరల్‌కు 23 జీపీలు రిజర్వుచేశారు. బీసీ సామాజిక వర్గానికి 33(15శాతం) గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్లు కేటాయించగా, బీసీ మహిళలకు 11, జనరల్‌కు 20 గ్రామపంచాయతీలను కేటాయించారు. డివిజన్ పరిధిలో మహిళకు పెద్దపీట వేశారు. అందులో భాగంగా 64 (29శాతం) గ్రామపంచాయతీలను మహిళకు రిజర్వు చేయగా, మరో 64 స్థానాలకు జనరల్ స్థానాలు గుర్తించి రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను అధికారికంగా పూర్తిచేశారు. గతంలో నిర్ధారించిన రిజర్వేషన్లలో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి. డ్రా పద్ధతిలో ఖరారైన రిజర్వేషన్లు కొన్ని స్థానాల్లో ఆశావాహులను నిరుత్సాహపరిచాయి. దీంతో పోటీపడేందుకు సిద్ధపడుతున్న ఔత్సాహికులు తాజా రిజర్వేషన్ల కేటాయింపులతో డీలాపడ్డారు.

అనుముల

● అడవిదేవులపల్లి మండలంలోని 13 గ్రామపంచాయతీలుండగా బాల్నేపల్లి (ఎస్టీ మహిళ), మొల్కచర్ల (ఎస్టీ మహిళ), ముదిమాణిక్యం(ఎస్టీ జనరల్), నడిగడ్డ(ఎస్టీ జనరల్),కొత్తనందికొండ (ఎస్టీ మహిళ), ఉల్సాయిపాలెం (ఎస్టీ జనరల్), అడవిదేవులపల్లి (జనరల్), చాంప్లాతండా(జనరల్ మహిళ), చిట్యాల(జనరల్), గోన్యాతండా(జనరల్), జిలకరకుంటతండా (జనరల్ మహిళ), బంగారుకుంటతండా(జనలర్), నల్లమెట్టతండా(జనరల్ మహిళ)

● దామరచర్ల మండలంలోని 35 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలిలా ఉన్నాయి. రాజగట్టు (ఎస్సీజనరల్), తాళ్లవీరప్పగూడెం (ఎస్సీ జనరల్), తెట్టెకుంట (ఎస్సీ మహిళ), వాడపల్లి (ఎస్సీ మహిళ), బెట్టేతండా (ఎస్టీ జనరల్), బొల్లిగుట్టతండా (ఎస్టీ జనరల్), గణేష్‌పహాడ్ (ఎస్టీ జనరల్), కల్లెపల్లి (ఎస్టీ మహిళ), కేశవపురం (ఎస్టీ జనరల్), కేజేరెడ్డికాలనీ (ఎస్టీ జనరల్), లావూరిబీక్యాతండా(ఎస్టీ మహిళ), మంగళదుబ్బతండా(ఎస్టీ మహిళ), నర్సాపురం(ఎస్టీ మహిళ), పుట్టలగడ్డ(ఎస్టీ మహిళ), రాళ్లవాగుతండా(ఎస్టీ జనరల్), శాంతినగర్ (ఎస్టీ జనరల్), తిమ్మాపురం(ఎస్టీ జనరల్), వీర్లపాలెం(ఎస్టీ మహిళ), వాత్యాతండా(ఎస్టీ మహిళ), బాలాజీనగర్ (జనరల్ మహిళ), బడావత్‌తండా(జనరల్), బొత్తలపాలెం (జనరల్), దామరచర్ల (జనరల్ మహిళ),దిలావర్‌పూరం (జనరల్), గోన్యాతండా (జనరల్ మహిళ), జైత్‌రామ్‌తండా(జనరల్), కొండ్రపోల్ (జనరల్ మహిళ), మాన్‌తండా(నజరల్), సునావత్‌తండా (జనరల్ మహిళ),తూర్పుతండా (జనరల్ మహిళ), గాంధీనగర్(జనరల్ మహిళ), ఇర్కిగూడెం (జనరల్), కేతావత్‌తండా (జనరల్), కొత్తపేటతండా (జనరల్), పార్తునాయక్‌తండా(జనరల్ మహిళ)

● మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల రిజర్వేషన్లను అధికారులు వెల్లడించారు. దొండవారిగూడెం(బీసీజనరల్), రాయినిపాలెం(బీసీజనరల్), శ్రీనివాసనగర్(బీసీ మహిళ), ఆలగడప (ఎస్సీ మహిళ), చిల్లాపురం(ఎస్సీ జనరల్), గోగువారిగూడెం(ఎస్సీమహిళ), సుబ్బారెడ్డిగూడెం(ఎస్సీ జనరల్), తడకమళ్ల(ఎస్సీ జనరల్), తక్కెళ్లపాడు(ఎస్సీ మహిళ), వెంకటాద్రిపాలెం(ఎస్సీ మహిళ), జప్తీరప్పగూడెం(ఎస్సీ జనరల్), బాలునాయక్‌తండా(ఎస్టీ మహిళ), బోట్యానాయక్‌తండా(ఎస్టీజనరల్), చింతపల్లి(ఎస్టీ జనరల్), హాతియాతండా(ఎస్టీ మహిళ), ఐలాపురం(ఎస్టీజనరల్), జంకుతండా(ఎస్టీ మహిళ), జటావత్‌తండా(ఎస్టీ జనరల్), కాల్వపల్లి తండా(ఎస్టీ మహిళ), కిష్టపురం (ఎస్టీజనరల్), కొత్తపేట(ఎస్టీమహిళ), కుంటకిందితండా(ఎస్టీజనరల్), కురియాతండా(ఎస్టీమహిళ), లావూడితండా(ఎస్టీ జనరల్), సీత్యాతండా(ఎస్టీజనరల్), అన్నారం(ఎస్టీ మహిళ), అవంతీపురం(జనరల్ మహిళ), బదలాపురం(జనరల్ మహిళ), ధీరావత్‌తండా(జనరల్ మహిళ), గూడూరు(జనరల్), జాలుబాయితండా(జనరల్), జేత్యాతండా(జనరల్ మహిళ), కాల్వపల్లి(జనరల్ మహిళ), కొత్తగూడెం(జనరల్), లక్ష్మీపురం(జనరల్), సామ్యగానితండా(జనరల్), తుంగపహాడ్(జనరల్), ఊట్లపల్లి(జనరల్), భాగ్యగోపసముద్రం(జనరల్ మహిళ), దుబ్బతండా(జనరల్), ముల్కలకాల్వ(జనరల్ మహిళ), రుద్రారం(జనరల్ మహిళ), తక్కెళ్లపహాడ్‌తండా(జనరల్), టీక్యాతండా(జనరల్ మహిళ), యాద్గార్‌పల్లి(జనరల్).

● తిరుమలగిరి(సాగర్) మండలంలో..

తెట్టెకుంట(బీజీ జనరల్), బోయగూడెం (ఎస్సీ జనరల్), కొంపల్లి(ఎస్సీ మహిళ), ఎల్లపురం(ఎస్సీ జనరల్), బట్టువెంకన్నబావితండ (ఎస్టీ మహిళ), చెంచువారితండ(ఎస్సీ జనరల్), చింతలపాలెం(ఎస్టీ మహిళ), దాన్‌సింగ్‌తండ(ఎస్టీ జనరల్), గోడుమడ్క(ఎస్టీ మహిళ), జల్‌తండ(ఎస్టీ మహిళ), కీత్యాతండ(ఎస్టీ జనరల్), మేగ్యాతండ(ఎస్టీ జనరల్), నాగార్జునపేట(ఎస్టీ జనరల్), నాయకునితండ(ఎస్టీ మహిళ), పెద్దబావితండ (ఎస్టీమహిళ), పిల్లిగుండ్లతండ(ఎస్టీ జనరల్), రాజవరం(ఎస్టీ జనరల్), రంగుండ్ల(ఎస్టీ జనరల్), సపావత్‌తండ(ఎస్టీ జనరల్), శ్రీరాంపురం(ఎస్టీ మహిళ), సుంకిశాలతండ(ఎస్టీ మహిళ), తూటిపేటతండ(ఎస్టీ మహిళ), ఎల్లాపురంతండ(ఎస్టీ మహిళ), ఎర్రచెరువుతండ(ఎస్టీ జనరల్), అల్వాల(జనరల్ మహిళ), జువ్విచెట్టుతండ(జనరల్), నెల్లికల్లు(జనరల్), నేతాపూర్(జనరల్), సిల్గాపూర్(జనరల్), తిరుమలగిరి(జనరల్ మహిళ), గర్కెనేటితండ(జనరల్), గట్టుమీదితండ(జనరల్ మహిళ), సీతల్‌తండ(జనరల్‌మహిళ), తిమ్మాయిపాలెం(జనరల్ మహిళ), తునికినూతల(జనరల్)కు కేటాయించారు.



చెల్మారెడ్డిగూడెం (బీసీమహిళ), కాశివారిగూడెం (బీసీ జనరల్), కొట్టాల(బీసీ జనరల్), పంగవానికుంట(బీసీ జనరల్), తిమ్మాపూరం(బీసీ మహిళ), కొర్వానిగూడెం(ఎస్సీ మహిళ), కుపాస్‌పల్లి(ఎస్సీ జనరల్), ముక్కముల(ఎస్సీ జనరల్), పాలెం(ఎస్సీ జనరల్), వీర్లగడ్డతండ(ఎస్సీ మహిళ), పంగవానికుంటతండ(ఎస్టీజనరల్), పేరూరు(ఎస్టీమహిళ), హజారిగూడెం(జనరల్), ఇబ్రహీంపేట(జనరల్), పులిమామిడి(జనరల్), రామడుగు(జనరల్), శ్రీనాధ్‌పూర్(జనరల్ మహిళ), అన్నారం(జనరల్ మహిళ), చింతగూడెం(జనరల్), కొత్తపల్లి (జనరల్), మదారిగూడెం(జనరల్ మహిళ), మారేపల్లి(జనరల్ మహిళ), నాయుడిపాలెం(జనరల్), యాచారం(జనరల్ మహిళ)

నిడమనూరు

ఇండ్లకోటయ్యగూడెం(బీసీ జనరల్), నిడమనూరు(బీసీ మహిళ), పార్వతీపురం(బీసీ మహిళ), తుమ్మడం(బీసీ జనరల్), వల్లభాపురం(బీసీ జనరల్), వేంపాడు(బీసీ జనరల్), వెంగన్నగూడెం(బీసీ మహిళ), బక్కమంతులపాడు(ఎస్సీ జనరల్), మారపాక(ఎస్సీ జనరల్), ముప్పారం(ఎస్సీ మహిళ), రాజన్నగూడెం(ఎస్సీ జనరల్), సూరేపల్లి(ఎస్సీ మహిళ), ఊట్కూరు(ఎస్సీ మహిళ), రేగులగడ్డ(ఎస్టీ జనరల్), గుంటిపల్లి(జనరల్ మహిళ), గుంటకగూడెం(జనరల్ మహిళ), శాఖాపురం(జనరల్), వెనిగండ్ల(జనరల్ మహిళ), ఎర్రబెల్లి(జనరల్), బంకాపురం(జనరల్), బంటువారిగూడెం(జనరల్ మహిళ), మర్లగడ్డక్యాంపు(జనరల్), ముకుందాపురం(జనరల్‌మహిళ), నందికొండవారిగూడెం(జనరల్), నారమ్మగూడెం(జనరల్), సోమారిగూడ (జనరల్‌మహిళ) వడ్డెరగూడ (జనరల్ మహిళ), వెంకటాపూర్(జనరల్), ఎర్రగూడెం(జనరల్)

పెద్దవూర

పెద్దవూర(బీసీ జనరల్), తిప్పలమడుగు (బీసీమహిళ),తుంగతుర్తి(బీసీ జనరల్), బాసిరెడ్డిపల్లి(ఎస్సీ మహిళ), కొత్తలూరు(ఎస్సీ జనరల్), పిన్నవూర(ఎస్సీ మహిళ), సంగారం(ఎస్సీ జనరల్), బట్టుగూడెం(ఎస్టీ మహిళ), చింతపల్లి(ఎస్టీ జనరల్), జెమ్యానాయక్‌తండా(ఎస్టీ మహిళ), జైరామ్‌తండా(ఎస్టీజనరల్), పార్వేదుల(ఎస్టీ మహిళ), పొట్టివానితండా(ఎస్టీ మహిళ), పులిచర్ల(ఎస్టీ జనరల్), పుల్యాతండా(ఎస్టీజనరల్), ఊట్లపల్లి(ఎస్టీ జనరల్), చలకుర్తి(జనరల్), కోమటికుంటతండా(జనరల్ మహిళ), కుంకుడుచెట్టుతండా(జనరల్), నైనంవానికుంటతండా(జనరల్), పెద్దగూడెం (జనరల్ మహిళ), పోతునూరు (జనరల్), సిరసనగండ్ల (జనరల్ మహిళ), గార్నెకుంట (జనరల్), లింగంపల్లి (జనరల్ మహిళ), నీమానాయక్‌తండా (జనరల్), పల్తీతండా (జనరల్ మహిళ), వెల్మగూడెం (జనరల్ మహిళ)

మాడ్గుపల్లి ..

బొమ్మకల్ (బీసీ మహిళ), ధర్మపురం (బీసీజనరల్), గండ్రవానిగూడెం (బీసీ మహిళ), గారెకుంటపాలెం (బీసీ జనరల్), మాడ్గుపల్లి (బీసీ జనరల్), పాములపాడు(బీసీజనరల్), తోపుచర్ల(బీసీమహిళ), భీమనపల్లి(ఎస్సీమహిళ), గుర్రప్పగూడెం(ఎస్సీజనరల్), కల్వెలపాలెం(ఎస్సీమహిళ), కుక్కడం(ఎస్సీమహిళ), అబంగాపురం(ఎస్టీజనరల్), గజలాపురం(ఎస్టీజనరల్), ఇందుగుల(ఎస్టీమహిళ), చెరువుపల్లి(జనరల్), ఇస్కబావిగూడెం(జనరల్‌మహిళ), కేశవపురం(జనరల్‌మహిళ), మాచినపల్లి(జనరల్), సీత్యాతండ (జనరల్‌మహిళ) ఆగామోత్కూర్(జనరల్ మహిళ), చిరుమర్తి(జనరల్ మహిళ), దాసారం(జనరల్), గోపాలపురం(జనరల్), కన్నెకల్(జనరల్), కొత్తగూడెం(జనరల్ మహిళ), నారాయణపూరం(జనరల్), పూసలపహాడ్(జనరల్), పోరెడ్డిగూడెం(జనరల్ మహిళ)

వేములపల్లి..

12 గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. కామేపల్లి(బీసీ మహిళ), రావులపెంట(బీసీ జనరల్), సల్కునూరు(బీసీ జనరల్), మొల్కపట్నం(ఎస్సీ మహిళ), శెట్టిపాలెం(ఎస్సీ జనరల్), వేములపల్లి(ఎస్సీ జనరల్), ఆమనగల్లు(జనరల్), తిమ్మారెడ్డిగూడెం(జనరల్), అన్నపురెడ్డిగూడెం(జనరల్), బుగ్గబావిగూడెం(జనరల్ మహిళ), లక్ష్మీదేవిగూడెం(జనరల్), మంగాపురం (జనరల్‌మహిళ)

త్రిపురారం..

కొణతాలపల్లి(బీసీ మహిళ), నిలాయిగూడెం(బీసీ జనరల్), రాగడప(బీసీ జనరల్), అన్నారం(ఎస్సీ మహిళ), బెజ్జికల్(ఎస్సీ జనరల్), దుగ్గేపల్లి(ఎస్సీ జనరల్), కామారెడ్డిగూడెం (ఎస్సీ జనరల్), త్రిపురారం(ఎస్సీ మహిళ), అల్వాలపాడు (ఎస్టీ మహిళ), అంజనపల్లి(ఎస్టీ జనరల్), అప్పలమ్మగూడెం(ఎస్టీ మహిళ), బడాయిగడ్డ (ఎస్టీజనరల్), డొంకతండ(ఎస్టీజనరల్), లోక్యాతండా (ఎస్టీ మహిళ), మాటూరు (ఎస్టీజనరల్), రాజేంద్రనగర్ (ఎస్టీ జనరల్), వస్రాంతండ (ఎస్టీ మహిళ), బొర్రాయిపాలెం(జనరల్), బృందావన్‌పూర్ (జనరల్), కంపసాగర్ (జనరల్‌మహిళ), కాపువారిగూడెం (జనరల్), కుంకుడుచెట్టుతండ (జనరల్) లచ్చయ్యతండ (జనరల్), పలుగుతండ(జనరల్), రూప్లాతండ(జనరల్), సత్యంపాడుతండ(జనరల్‌మహిళ), సత్యనారాయణపురం(జనరల్‌మహిళ), బాబుసాయిపేట(జనరల్‌మహిళ), చెన్నాయిపాలెం(జనరల్), కంపాలపల్లి(జనరల్ మహిళ), మర్రిగూడ(జనరల్), పెద్దదేవులపల్లి(జనరల్)

రిజర్వేషన్లలో చిత్ర విచిత్రాలు

(5వపేజీ తరువాయి)

జిల్లా కోటాకు సర్దుబాటయ్యేలా ఏ మండలంలో ఏ రిజర్వ్‌డ్ కేటగిరీ జనాభా ఎక్కువుంటే, ఆ కేటగిరీకి ఎక్కువ సీట్లు కేటాయించి, ఆ సంఖ్యను ఆయా మండలాలకు నిర్దేశించి, సీలింగ్ సంఖ్యకు అనుగుణంగానే ఆయా మండలాల్లో సీట్లను రిజర్వ్ చేశారు. అందువల్లే కొన్ని మండలాలో 10శాతానికి మించి బీసీ, ఎస్సీల జనాభా ఉన్నా రిజర్వేషన్లలో ఒక్క సర్పంచ్ స్థానమూ దక్కలేదని ఆయా సంఘాల నాయకులు వాపోతున్నారు. ఇది సరైన విధానం కాదని, మండలం యూనిట్‌గా పరిగణించినప్పుడు సీట్ల సంఖ్యను కూడా మండల స్థాయిల్లోనే ఖరారు చేయాలే తప్ప, సీట్ల సంఖ్యను జిల్లా స్థాయిలో నిర్ణయించడం ఏమేరకు సమంజసమనే వాదన వినిపిస్తోంది.

10శాతం జనాభా దాటిన చోట ఒక్క సర్పంచ్ స్థానం దక్కని వైనం

సాంకేతికంగా, న్యాయపరంగా ఇబ్బందులు లేకుండా రాష్ట్ర స్థాయికి వచ్చేసరికి 50శాతానికి లోబడి రిజర్వేషన్లు ఉండేలా ఖరారు చేశారని, కానీ క్షేత్ర స్థాయిలో సర్పంచ్ రిజర్వేషన్ల కేటాయింపుల్లో అధికారులు విచక్షణతో వ్యవహరించలేదని విమర్శలు వస్తున్నాయి. అందుకే మండల స్థాయిల్లో పరిశీలించినప్పుడు సమతుల్యత లోపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దామరచర్ల మండలంలో 35 పంచాయతీలకు బీసీలకు ఒక్కటంటే ఒక్క సర్పంచ్ స్థానం కేటాయించలేదు. 2019 రిజర్వేషన్లలో ఈ మండలంలో బీసీలకు రెండు సర్పంచ్ స్థానాలు కేటాయించారు. మండలంలో జనాభాపరంగా పరిశీలిస్తే, ఎస్టీ తర్వాత బీసీల జనాభానే అత్యధికంగా ఉంది. అలాంటి చోట బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానమూ ఇవ్వకపోవడమేంటని, రాజకీయ ప్రేరేపితంతోనే ఇలా చేసి ఉంటారని బీసీ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అడవిదేవులపల్లి మండలంలో 13 పంచాయతీల్లో ఒక్కటీ బీసీలకు దక్కలేదు. 2019లోనూ ఈ మండలంలో బీసీలకు ఒక్క స్థానమూ కేటాయించలేదు. నేరేడుగొమ్ము మండలంలో 21 పంచాయతీల్లో 2019లో ఒక్క స్థానం కేటాయించగా, ప్రస్తుతం ఒక్క సర్పంచ్ స్థానమూ బీసీలకు కేటాయించలేదు. అడవిదేవులపల్లి మండలంలో 2019లో ఒక్క సర్పంచ్ స్థానం ఎస్సీలకు కేటాయించగా, ఈ దఫా ఒక్క సీటూ కేటాయించలేదు. మండలాలకు రిజర్వేషన్ల సంఖ్యను కేటాయించే సందర్భంలోనే 10శాతం జనాభా దాటిన ప్రతీ రిజర్వ్‌వర్గానికి కనీసం ఒక్క స్థానమైనా ఉండాలనే స్పృహతో కేటాయింపులు చేస్తే ప్రస్తుత విమర్శలకు, సందేహాలకు ఆస్కారం ఉండేది కాదని, అధికారుల్లో అది కొరవడడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

12 మండలాల్లో ఎస్టీలకు సర్పంచ్ స్థానాలు జీరో

జిల్లాలో తాజాగా కేటాయించిన రిజర్వేషన్లలో 33 మండలాలకు 12 మండలాల్లో ఎస్టీ వర్గానికి ఒక్క సర్పంచ్ స్థానం కూడా రిజర్వ్‌కాలేదు. ఈ మండలాల్లో ఎస్టీల జనాభా అతి స్వల్పంగా ఉండడం, మండలంలో జనాభా ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకొని సీట్ల సంఖ్యను ఖరారు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. నల్లగొండ, తిప్పర్తి, కేతేపల్లి, నార్కట్‌పల్లి, చిట్యాల, నకిరేకల్, శాలిగౌరారం, కట్టంగూరు, వేములపల్లి, మునుగోడు, గట్టుప్పల్, చండూరు మండలాల్లో ఎస్టీ వర్గాలకు ఒక్క సర్పంచ్ స్థానం కూడా దక్కలేదు. దీంతో మైదాన ప్రాంతాల్లో స్వల్ప సంఖ్యలో ఉండే ఆదివాసీ, లంబాడీయేతర ఎస్టీ కులాలకు సర్పంచ్ పదవి తీరని కలగా మిగిలిపోతుందనే అభిప్రాయం ఆయా వర్గాల్లో వెల్లడవుతోంది. అయితే జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ డివిజన్లలో ఓపెన్ కేటగిరీలో కేటాయించిన పలు గ్రామపంచాయతీల్లోనూ ఎస్టీల జనాభా అధికంగా ఉండడడంతో ఆయా వర్గాల అభ్యర్థులే సర్పంచ్ స్థానాలు గెలుచుకునే అవకాశాలున్నాయని, దీంతో ఎస్టీలకు కేటాయించిన సంఖ్య కంటే అధికంగానే సర్పంచ్ పదవులు దక్కుతాయనే అభిప్రాయాలు ఆయా ప్రాంతాల్లో ఉంది.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం

డిండి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా చెంచు పెంటలను సందర్శించేందుకు వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం డిండిలో ఘన స్వాగతం పలికారు. బిర్సా ముండా జయంతి ఉత్సవాల్లో భాగంగా చెంచు పెంటలను సందర్శించేందుకు వెళుతున్న రామచందర్‌రావు డిండి మండలకేంద్రంలో కొద్దిసేపు ఆగారు. స్వాగతం పలికిన వారిలో ఏటి కృష్ణ, రాధిక ఉన్నారు.

శిశు విక్రయాలు, బాల్య వివాహాలు చేస్తే చర్యలు

దేవరకొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): శిశు విక్రయాలు, బాల్య వివాహాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు చేపడుతామని దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. దేవరకొండలో ఎంపీడీవో డానియెల్, సీడీపీవో చంద్రకళతో కలిసి మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటుచేసి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్

మిర్యాలగూడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక పీఎన్‌ఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 6, 7 తేదీల్లో మాడ్గులపల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా ఎనిమిదో మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం ప్రజానాట్య మండలి ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ జానపద కళలను, ప్రజా సమస్యలపై విభిన్న కళారూపాలను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని పీఎన్‌ఎం కళాకారులు పెంపొందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పీఎన్‌ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పల్ల ప్రసాదు, బసవరాజు వెంకన్న, జడ వెంకటయ్య, మంద మోసు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మల్లేష్, నాయకులు

దామరచర్ల: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే కార్యకర్తలు ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి ప్రజలను చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, దయానంద్, వెంకటయ్య, ఖాజా మోహినొద్దిన్, మట్టారెడ్డి, దుర్గయ్య, శ్రీను, శాంతమ్మ పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాల పంపిణీలో జిల్లా ఫస్ట్

(5వపేజీ తరువాయి)

అధికారులు పేర్కొంటున్నారు.

మహిళా సంఘాలకు పెరిగిన ప్రాధాన్యం

జిల్లాలో మహిళా సంఘాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో అదే స్థాయిలో వారి జీవనప్రమాణాలూ పెరిగాయని అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా బ్యాంకు లింకేజీ రుణాల్లోనూ జిల్లాలో మహిళా సంఘాలకు ప్రాధాన్యమైన స్థానం దక్కింది. 2024-25 సంవత్సరంలో రూ.1173.86 కోట్ల విలువైన బ్యాంకు రుణాలు మహిళలకు దక్కగా, ఈ ఏడాది ఇప్పటివరకు రూ.800కోట్ల రుణాలు దక్కాయి. ఇది కాస్తా రూ.1500కోట్లకు చేరుతుందని అధికారులు చెబుతున్నారు. స్త్రీనిధి పథకం కింద రూ.74.84కోట్ల రుణాలిచ్చారు. ఈ రుణాలతో మహిళలు చిరువ్యాపారాలు, టైలరింగ్ వంటి స్వయం ఉపాధి పథకాలు నిర్వహిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నీలగిరి మహిళా సమాఖ్యకు రూ.5కోట్ల విలువైన పెట్రోల్ బంక్‌ను కూడా అప్పగించేందుకు రంగం సిద్ధమైంది. కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ కూడా మహిళలకు అప్పగించారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు అందజేసే యూనిఫాం కుట్టుపనిని (స్టిచ్చింగ్ కాంట్రాక్ట్) కూడా మహిళలకే కేటాయించారు. దీంతో 418 సంఘాలకు రూ.1.12కోట్ల ఆర్థిక ప్రయోజం దక్కింది. అయిటిపాముల గ్రామంలో 50 మంది మహిళలకు సోలార్ విద్యుత్ తయారీకి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో తోడ్పాటు అందించారు. అందుకు ఈ గ్రామంలో మహిళలకు ప్రతినెలా రూ.2.50లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. చండూరు మండలం సిర్దేపల్లిలో, తిరుమలగిరి సాగర్ మండలం అల్వాలలోనూ సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నారు. అదేవిధంగా 4,613 సంఘాలకు పాడిపశువుల పెంపకం కోసం రుణాలు ఇచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనుల నిర్వహణ బాధ్యతలను సైతం జిల్లాలో మహిళా సంఘాలకు అప్పగించారు. ఇలా జిల్లాలో మహిళా సంఘాలకు ప్రాధాన్యం పెరగడంతో అధిక రుణాలు మంజూరవుతున్నాయి.

శబరిమల పవిత్రతను కాపాడాలి

చింతపల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): సమాజంలోని ప్రతిఒక్కరూ శబరిమల పవిత్రను కాపాడాలని అయ్యప్ప దీక్ష కమిటీ సభ్యుడు రమణ గురుస్వామి తెలిపారు. సోమవారం చింతపల్లి మండలంలోని వేంకటేశ్వరనగర్ (మాల్)లో విలేకర్లతో మాట్లాడారు. అయ్యప్ప మాల వేసుకున్న ప్రతిఒక్కరూ 41 రోజులు మండల దీక్ష తీసుకొని నియమాలు అనుసరించాలన్నారు. కార్యక్రమంలో అర్చకుడు మురుకుంట్ల శ్రీనివాస్‌శర్మ, గురుస్వాములు మట్ట యాదయ్య గౌడ్, మల్లోజు జగతయ్య, జంగయ్య, వెంకటయ్య, కాసుల వెంకటేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రజకుల సమస్యలను పరిష్కరించాలని రజక సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఆమంచ అంజయ్య అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని నాయినోనికుంటలో రజకసంఘం ఆధ్వర్యంలో 30వేల చేప పిల్లలను వదిలి మాట్లాడారు. రజకులు తరతరాలుగా నాయినోనికుంటలో దుస్తులు ఉతికి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. దోబీఘాట్లు నిర్మించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

జడ్పీ పరిధిలో ఇవేం సర్దుబాట్లు!

(5వపేజీ తరువాయి)

అధికారులు కసరత్తు చేశారు. అటెండర్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు అప్‌గ్రేడ్ చేసి నియామకాలు చేశారు. 59 పోస్టులను భర్తీ చేయడం కోసం అప్‌గ్రేడ్ చేసిన అనంతరం డీటీవో కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. వారికి సంబంధించిన జీతభత్యాలు మంజూరయ్యేందుకు ప్రభుత్వానికి నియామకాల సమాచారం కచ్చితంగా ఇవ్వాల్సి ఉంటుంది. జూనియర్ అసిస్టెంట్‌గా పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తే పేస్కేలు మారడంతోపాటు రెగ్యులర్‌గా వేతనాలు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఈ 59 పోస్టుల నియామకాల సమయంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు పోస్టింగ్‌లు కేటాయించడంలో జడ్పీ అధికారులు తత్తరపాటుకు గురయ్యారు. వివిధ సంఘాల నేతలతో పాటు రాజకీయ నేతల ఒత్తిళ్లు, పైరవీల ఆధారంగా పలు పాఠశాలల్లో ఒకరు ఉండాల్సిన చోట ఇద్దరిని, ముగ్గురిని సైతం కేటాయించారు. కారుణ్య నియామకాల సందర్భంగా వారికి శిక్షణ ఇచ్చి పోస్టింగ్‌లు ఇవాల్సి ఉంటుంది. అవసరం లేని చోట ఎక్కువ మంది సిబ్బంది ఉండటంతో వారికి పనిలేకపోవడం, పని ఉన్న చోట సిబ్బంది నియామకం చేయక పోవడం గమనార్హం. కొంత మంది ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలకు సిబ్బందిని కేటాయించాలని జిల్లా పరిషత్ అధికారులను కోరుతూ లేఖలు ఇచ్చినా, వాటిని బుట్టదాఖలు చేశారు.

రేషనలైజేషన్ చేయాలని సూచనలు ఉన్నా

ప్రభుత్వ పాఠశాలల్లో నాన్‌టీచింగ్ సిబ్బందిని రేషనలైజేషన్ చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించడంతో పాటు పలు సూచనలు చేసింది. అయితే ఆ ఆదేశాలు జిల్లా పరిషత్ పరిధిలో అమలు కాని పరిస్థితి ఉంది. ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులపై భారం తగ్గించడం కోసం సిబ్బందిని రేషనలైజేషన్ చేయాలి. చాలా మంది ప్రధానోపాధ్యాయులు ప్రతిపాదనలు పంపినా అవి బుట్టదాఖలయ్యాయి. రేషనలైజేషన్ కోసం ఉన్నతాధికారులకు రాష్ట్ర స్థాయిలోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం నుంచి లేఖలు కూడా వచ్చినట్లు తెలిసింది. నాన్ టీచింగ్ సిబ్బందిని కారుణ్య నియామకాల కింద భర్తీ చేసినప్పుడు ఆయా పాఠశాలల్లో పరిస్థితులు తెలుసుకొని విద్యార్థులు, టీచర్ల సంఖ్యకు అనుగుణంగా పోస్టింగులు ఇవాల్సి ఉన్నప్పటికీ, ఇష్టానుసారంగా నియమించారు. దీంతో పాఠశాలల వ్యవస్థ బలహీనంగా మారే పరిస్థితి కన్పిస్తోంది. మొత్తంగా జడ్పీ పరిధిలో బోధనేతర సిబ్బంది నియామకం అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మద్దతు ధర కల్పించడమే లక్ష్యం



కొత్తపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హాలియా మార్కెట్ వైస్ ఛైర్మన్ కలసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని బోయగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మద్దతు ధరతో పాటు బోనస్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నెమలి శ్రీధర్‌రెడ్డి, మెండె సైదయ్య, సంఘబంధం అధ్యక్షురాలు నాగమ్మ, వీబీకే జ్యోతి, గుత్తా లక్ష్మీ, పృథ్వీ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం కొత్తపల్లి, చల్మారెడ్డిగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగొండ పీడీ వై.శేఖర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డైరెక్టర్ రఘుపతిరెడ్డి, అలుగుల బ్రహ్మరెడ్డి, కోట నాగిరెడ్డి పాల్గొన్నారు.

కష్టపడితేనే గుర్తింపు : ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కష్ట పడితేనే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు స్వీకరించిన ఫొటోగ్రాఫర్ పుట్ల నాగేశ్వర్‌రావును అభినందించి మాట్లాడారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎండీ అస్లాం, చేగొండి మురళీయాదవ్, దసరాజు జయరాజ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ చీరల పంపిణీ

● డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), మాడ్గులపల్లి, వేములపల్లి, గుర్రంపోడు, అడవిదేవులపల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): అర్హులైన మహిళలందరికీ చీరల పంపిణీ చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తిరుమలగిరిసాగర్‌లో చీరల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అదే విధంగా డివిజన్‌లోని తిరుమలగిరి(సాగర్), మాడ్గులపల్లి, వేములపల్లి, గుర్రంపోడు, అడవిదేవులపల్లి మండలాల్లో పలువురు ప్రజాప్రతినిధులు చీరలు పంపిణీ చేశారు.

మాజీ ఎమ్మెల్యే నానమ్మ మృతి

దేవరకొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నానమ్మ రమావత్ కోమటి(94) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. రవీంద్రకుమార్ స్వగ్రామమైన దేవరకొండ మండలం రత్యతండాలో మృతి చెందిన కోమటి మృతదేహనికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, పలువురు బీఆర్‌ఎస్ నేతలు, గిరిజన నాయకులు మృతికి సంతాపం తెలిపి మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

'ఉపాధి' పనులపై ఓపెన్ ఫోరం రేపు

నిడమనూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఏడాది కాలంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఈ నెల 26న సామాజిక తనిఖీ(ఓపెన్ ఫోరం) కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు రూ.4.69 కోట్ల ఉపాధి హామీ పథకం నిధులతో 442 పనులు చేపట్టారు. పనులపై మండలంలోని గ్రామాల్లో ఈ నెల 13 నుంచి 25 వరకు 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో డీఆర్పీల బృందం సామాజిక తనిఖీలు నిర్వహించింది. పనులపై గ్రామస్థాయిలో సామాజిక తనిఖీలు ముగిసినందున బుధవారం ఓపెన్ ఫోరం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో హిమబిందు తెలిపారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో..
'ఆంధ్రజ్యోతి'కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! పత్రిక పంపిణీలో ఏమైనా అసౌకర్యం ఎదురైందా! మాకు సమాచారమివ్వండి.. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు. సంప్రదించగలరు : మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా
ACM - 9985411394 Miryalguda ACO - 9963624250, Miryalguda SR - 9542690885, Devarkonda SR - 9392062350, Haliya SR - 9885226544